RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి : 13 | సంచిక : 121 | మంగళవారం, ఆగష్టు 26, 2025, | పేజీలు - 8 | వెల : 3/-




# ఓయూలో సీఎం రేవంత్ రెడ్డి ఉగ్రరూపం



**హైదరాబాద్, ఆగస్టు 25:** తెలంగాణకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యామ్నాయ పదమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అలాంటి ఉస్మానియా యూనివర్సిటీకి ఎంతో చరిత్ర ఉందన్నారు. దేశ రాజకీయాలను శాసించిన ఎంతో మంది నేతలు ఈ యూనివర్సిటీ నుంచి వచ్చిన విద్యార్థులేనని ఆయన గుర్తు చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి, మాజీ సీఎం మర్రి చెన్నారెడ్డి తదితరులంతా ఈ యూనివర్సిటీ విద్యార్థులేనని ఆయన సోదాహరణగా వివరించారు. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు.దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.డ్రగ్స్, గంజాయిపై ఆందోళన.రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వేగంగా విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. యువతను డ్రగ్స్, గంజాయి పట్టి పీడిస్తున్నాయని ఆవేదన చెందారు. విద్యా సంస్థల్లో చైతన్యవంతమైన చర్చలు లేక పోవడం వల్లే డ్రగ్స్ సమస్య ఉత్పన్నమవుతుందని చెప్పారు. చిన్న కాలేజీల్లో సైతం విద్యార్థులు గంజాయికి అలవా టుపడుతున్నారని తెలిపా రు. పేదలకు పంచేందు కు భూములు లేవు.. ఖజానా ఖాళీగా ఉందన్నారు.మళ్లీ ఓయూకి వస్తా.చదువు ఒక్కటే మిమ్మల్ని గుణవంతులు, ధనవంతులను చేసేదంటూ విద్యార్థులకు సీఎం రేవంత్ సూచించారు. మిమ్మల్ని ఇబ్బంది పెట్టేలా ఉన్న నిర్ణయాలను వ్యతిరేకించండి.. అందుకు నిరసన తెలపండంటూ విద్యార్థులకు క్లియర్ కట్‌గా సందేశాన్ని ఇచ్చారు. కానీ సమస్యలు పరిష్కరించేందుకు వచ్చిన వారిని మాత్రం అడ్డుకోకండంటూ విద్యార్థులకు ఆయన హితవు పలికారు. తాను మళ్లీ ఉస్మానియా యూనివర్సిటీకి వస్తానని స్పష్టం చేశారు.ఒక్క పోలీస్ కూడా ఉండకూడదు..డిసెంబర్‌లో మళ్లీ ఆర్ట్స్ కాలేజీలోనే మీటింగ్‌కు హాజరవుతానన్నారు. తాను వచ్చే రోజు క్యాంపస్‌లో ఒక్క పోలీస్ కూడా ఉండొద్దన్నారు. విద్యార్థులను నిరసన చేసుకోనివ్వండంటూ పోలీసులకు సూచించారు. తానను అడ్డుకునే విద్యార్థులకు సమాధానం చెబుతానంటూ యూనివర్సిటీ క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.అంతకుముందు.. ఓయూలో ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. రూ. 90 కోట్లతో నిర్మించిన హాస్టల్ భవనాలను సీఎం ప్రారంభించారు. అలాగే హాస్టల్ భవనాలు, డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్ భవనాలను సైతం సీఎం రేవంత్ ప్రారంభించారు. దాదాప 20 ఏళ్ల తర్వాత ఉస్మానియా యూనివర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేశారు. ఓయూకి సీఎం రాక సందర్భంగా పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరోవైపు సీఎం పర్యటన సందర్భంగా యూనివర్శిటీలోని విద్యార్థులు ఆందోళనకు దిగనున్నారంటూ పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు.

### ప్రధాని మోదీ డిగ్రీపై వివాదం సీఐసీ ఆదేశాలను

## కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీడిగ్రీ చదువు గురించి సమాచారం వెల్లడించాలని సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమీషన్ ఇచ్చిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు అడ్డుకున్నది. ఆ ఆదేశాలను హైకోర్టు పక్కనపెట్టేసింది. జస్టిస్ సచిన్ దత్తా ఫిబ్రవరి 27వ తేదీన తీర్పును రిజర్వ్ చేశారు. అయితే సీఐసీ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ ఢిల్లీ యూనివర్సిటీ దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు తీర్పునిచ్చింది. నీరజ్ అనే వ్యక్తి దాఖలు చేసిన ఆర్టీఐ దరఖాస్తు ఆధారంగా.. 1978లో బీఏ పరీక్షలు పాసైన విద్యార్థుల రికార్డులను తనిఖీ చేయాలని 2016, డిసెంబర్ 21వ తేదీన సీఐసీ ఆదేశాలు జారీ చేసింది.ఆ ఆదేశాలను తాజాగా హైకోర్టు కొట్టిపారేసింది. వర్సిటీకి అనుకూలంగా కోర్టు తీర్పునిచ్చింది. 1978లో ప్రధాని మోదీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఇదే కేసుపై గతంలో ఢిల్లీ వర్సిటీ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. సీఐసీ ఆదేశాలను కొట్టిపారేయాల ని ఆయన కోరారు. ప్రధాని డిగ్రీ వివరాలను వెల్లడించేందుకు ఢిల్లీ వర్సిటీకి ఎటువంటి అభ్యంతరాలు లేవని ఆయన తెలిపారు. 1978లో ఢిల్లీ వర్సిటీ నుంచి మోదీ బీఏ చదవినట్లు డిగ్రీ ఉందన్నారు.


## యాచారంలో భూదాన్ భూముల

## అన్యాక్రాంతంపై సీఎం సీరియస్




**హైదరాబాద్, ఆగస్టు 25:** యాచారంలో భూదాన్ భూముల అన్యాక్రాంతంపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 250 ఎకరాల భూదాన్ భూముల ఆక్రమణ, ఔషధ పరిశ్రమ భూసేకరణ కింద.. పరిహారం పొందిన ఆరోపణలపై వెంటనే దర్యాప్తు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ వ్యవహారంపై సమగ్ర నివేదిక అందిం చాలని రెవెన్యూ సెక్రటరీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.ఇంతకీ ఏం జరిగిందంటే. .యాచారం మండలంలోని తాటిపర్తి పరిధిలో 104 సర్వే నెంబర్‌లో దాదాపు 250 ఎకరాల భూమిని దాతలు 1955లో భూదాన్ యజ్ఞ బోర్డుకు అందజేశారు. 1997లో రాష్ట్ర ప్రభుత్వం.. 2006లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆ భూమిని భూదాన్‌గా గుర్తించి.. అందుకు సంబంధించిన సర్క్యూలర్లు జారీ చేశారు. ఈ మేరకు 2013లో యాచారం తాహసీల్దారుకు భూదాన్ యజ్ఞ బోర్డు లేఖ సైతం రాసింది. అయితే సదరు భూమిని కొనుగోలు చేశామంటూ హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు వ్యక్తులు హక్కులు క్లెయిమ్ చేసుకున్నారు.ఈ నేపథ్యంలో ఔషధ పరిశ్రమ కోసం చేపట్టిన భూసేకరణలో రెవెన్యూ అధికారులు పట్టాలుగా పరిగణించి.. ఎకరాకు రూ. 16 లక్షల చొప్పున రూ. 40 కోట్లు పరిహారం చెల్లించారు. మరోవైపు ఆ భూములను సాగు చేసుకుంటున్నామని.. పట్టాల కోసం దరఖాస్తు చేసుకుంటే భూదాన్ భూములు ఇవ్వలేదంటూ స్థానికులు ఆరోపిం చారు. అంతేకాకుండా.. ఔషధ పరిశ్రమ భూసే కరణలో భాగంగా వేరెవరో హక్కులున్నట్లుగా చూపి పరిహారం కాజేశారని వారు ఆరోపించారు. అంటే 250 ఎకరాల భూమి ధర రూ. 400 కోట్ల వరకు ఉండ వచ్చని అంచనా వేస్తున్నారు.యాచారం మం డ లం తాడిపర్తి పరిధిలో 104 సర్వే నంబరులో 250 ఎకరాల భూమిని కొందరు దాతలు 1955 భూదాన్ యజ్ఞ బోర్డుకు అందజేశారు.

## ఫిజి ప్రధాని రబుకాతో మోదీ చర్చలు



**న్యూఢిల్లీ: ఆగస్టు 25 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (సోమవారం) ఫిజి ప్రధాని సితివేని లిగమమడ రబుకాతో విస్తృత చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు వంటి రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం రబుకా ఆదివారం ఢిల్లీకి చేరుకున్నారు. దక్షిణ పసిఫిక్ దేశ ప్రధానమంత్రిగా రబుకాకు ఇది తొలి పర్యటన .ఫిజియన్ ప్రధానితో పాటు ఆదేశ ఆరోగ్య మంత్రి రతు అటోనియో లాలబలావు, అనేక మంది సీనియర్ అధికారులు ఈ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంలో ఉన్నారు. సముద్ర భద్రత రంగంలో ఫిజి.. భారతదేశానికి ముఖ్యమైన దేశం.రెండు దేశాలు బలమైన సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలను కలిగి ఉన్నాయి. 1879లో బ్రిటిష్ వారు భారతీయ కార్మికులను ఒప్పందం కింద ఫిజికి తీసుకెళ్లినప్పుడు ఫిజితో భారతదేశ సంబంధాలు ప్రారం భమయ్యా యి.భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిజి పర్యటన ఒక సంవత్సరం తర్వాత రబుకా భారతదేశంలో పర్యటిస్తున్నారు. ప్రధానమంత్రి రబుకా పర్యటన భారత్, ఫిజీ దేశాల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న శాశ్వత సంబంధాలను నొక్కి చెబుతుంది.ఇరు దేశాల మధ్య అన్ని రంగాలలో ద్వైపాక్షిక సంబంధాన్ని మరింత బలోపేతం చేయడానికి, దగ్గరి వ్యక్తుల మధ్య సంబంధాలను మరింతగా పెంచు కోవడానికి రెండు దేశాల ఉన్న నిబద్ధతను ఇది పునరుద్ఘాటిస్తుందని చెబుతున్నారు.

## సర్కారు బడి పిల్లలకు సుబ్రతో కప్ టోర్నమెంట్




**హైదరాబాద్ :** సర్కారు బడుల్లోని విద్యార్థులను ఫుట్‌బాల్ ఆటల్లో ప్రోత్సహించడంలో భాగంగా పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. సుబ్రతో కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను రాష్ట్రంలో నిర్వహిస్తున్నది. ఇప్పటికే జిల్లాస్థాయిలో అండర్-14 పోటీలు జరుగుతుండగా, ఇవి ముగిసిన తర్వాత రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నారు.

## 'సుప్రీం' తీర్పు వక్రీకరణ సబబు కాదు

### అమిత్ షా వ్యాఖ్యలను ఖండించిన రిటైర్డ్ జడ్జిలు



**న్యూఢిల్లీ :** సల్వాజుడుం రద్దు కేసులో సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరించి మాట్లాడటం సరికాదని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సుప్రీం తీర్పును తప్పుగా అర్థం చేసుకుంటున్నారని సుప్రీంకోర్టు, హైకోర్టులకు చెందిన ప్రముఖ విశ్రాంత న్యాయమూర్తులు అన్నారు. ఈ మేరకు అమిత్ షా వ్యాఖ్యలను ఒక ప్రకటనలో ఖండించారు.అమిత్ షా వ్యాఖ్యలను ఖండించిన వారిలో జస్టిస్ సంజీవ్ బెనర్జి, జస్టిస్ అంజనా ప్రకాష్, జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ కైలాష్ గంభీర్, జస్టిస్ మదన్, జస్టిస్ జేసీ, జస్టిస్ కురియన్, జస్టిస్ విక్రమ్, జస్టిస్ ఏకే పట్నాయక్, జస్టిస్ గోపాల్ గౌడ, జస్టిస్ మురళీధర్, జస్టిస్ గోవింద్ మథుర్, జస్టిస్ చంద్రు, జస్టిస్ గోపాల్ రెడ్డి, జస్టిస్ కన్నన్, జస్టిస్ చంద్రకుమార్, జస్టిస్ మోహన్ గోపాల్, జస్టిస్ సీహెచ్ ప్రవీణ్ కుమార్, జస్టిస్ రఘు రామ్ ఉన్నారు.రాజ్యసభలో సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించామని మోదీ ప్రభుత్వం అంగీకరించిందని కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేశ్ ఇటీవలే విమర్శించారు. సభలో వారి ఉనికికి ఏ పేరు ఉపయోగించినా అది పార్లమెంటుకు అవమానమని పేర్కొన్నారు. అమిత్ షా రాష్ట్రాల మండలి నియంత్రణను స్వాధీనం చేసుకున్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సైతం ఇదే విధంగా స్పందించారు. ఈ క్రమంలో అమిత్ షా తాజా ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు.అలాగే విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై సైతం అమిత్ షా విమర్శలు గుప్పించారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని వామపక్ష సానుభూతిపరుడిగా అభివర్ణించారు. ఆయన ఇచ్చిన సల్వా జుడుంపై తీర్పు కారణంగా రెండు దశాబ్దాలకు పైగా మనుగడ సాగించగలిగిందని అన్నారు. ఈ తీర్పుతో ఆదివాసుల ఆత్మరక్షణ హక్కును అంతం చేసి, నక్సల్స్?ను రక్షించారని ఆరోపించారు. సల్వాజుడుం కేసు తీర్పులో నక్స లిజాన్ని గానీ, దాని భావజాలాన్నిగానీ ఎక్కడా సమర్థించినట్లు పేర్కొనలేదని విశ్రాంత న్యా యమూర్తులు పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి తరపున ప్రచారం కోసం అమి త్ షా అటువంటి వ్యాఖ్యలు చేయడం సహేతు కం కాదని తప్పుబట్టారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక లు గౌరవప్రదంగా, భావజాల కేంద్రీకృ తంగా జరగాల్సిన ఎన్నికలని తెలిపారు. ఉపరా ష్ట్రపతి ఎన్నికలు వ్యక్తుల మధ్య జరగవని, అయినప్ప టికీ అత్యున్నత పదవిలో ఉన్న హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు దేశ న్యాయవ్యవస్థ స్వతం త్రతను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు.

## రాహుల్‌జీ ఆనాటి నైతికత ఏమైంది :అమిత్‌షా



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఫైర్ అయ్యారు. 'రాజ్యాంగ 130వ సవరణ బిల్లు -2025' విషయంలో రాహుల్ అనైతికంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వరుసగా మూడు ఎన్నికల్లో ఓడిపోయినందు వల్లే ఆయన నైతికతను పక్కన పెట్టి ఉండొచ్చని ధ్వజమెత్తారు. ప్రముఖ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేంద్ర హోంమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.కేసుల్లో దోషులుగా తేలే ప్రజాప్రతినిధులు తమ లోక్‌సభ/అసెంబ్లీ సీటును నిలుపుకునేందుకు మూడు నెలల డెడ్‌లైన్ పెట్టే నిబంధనతో 2013లో నాటి మన్మోహన్‌సింగ్ సర్కారు ఆర్డినెన్స్ తెచ్చిన విషయాన్ని అమిత్‌షా గుర్తుచేశారు. అయితే ఆ ఆర్డినెన్స్ కాపీలను ఆనాడు రాహుల్‌గాంధీ బహిరంగంగా చింపివేశారని తెలిపారు. నాడు యూపీఏ సర్కారు ఆ ఆర్డినెన్స్‌ను తెచ్చేందుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ, తీరా అది ప్రభుత్వ ఆమోదాన్ని పొందాక వ్యతిరేకించింద న్నారు. పశువుల దాణా కుంభకోణంలో ఆర్‌జేడీ చీఫ్ లాలూప్రసాద్ యాదవ్‌ను కాపాడటం కోసమే అప్పట్లో ఆర్డినెన్స్ కాపీని రాహుల్ చింపారాఅని కేంద్ర హోంమంత్రి ప్రశ్నించారు. దోషులుగా తేలే ఎంపీలు, ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు వ్యతిరేకంగా ఉండటంతో ఆ ఆర్డినెన్స్‌ను తదుపరిగా యూపీఏ సర్కారు ఉపసంహరించుకుందని అమిత్? షా అన్నారు. 'రాహుల్ జీ ఆనాటి మీ నైతికత ఏమైంది ? బహుశా మూడు వరుస ఎన్నికల్లో ఎదురైన పరాభవం వల్లే మీరు నైతికతను పక్కన పెట్టి ఉండొచ్చు. రాజకీయ ప్రయోజనం కోసమే రాజ్యాంగ 130వ సవరణ బిల్లు -2025ను పార్లమెంటులో ప్రవేశపెట్టకుండా కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డుకుంటున్నారు' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నైతికత అనేది సూర్య,చంద్రుల్లా స్థిరంగా ఉండాలని రాహుల్ గాంధీకి హితవు పలికారు.ఒకవేళ దేశ ప్రధానమంత్రే జైలుకు పోతే, జైలు నుంచే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ప్రభుత్వాలను నడపడం మంచి విషయమని మీరు భావిస్తున్నారా' అని అమిత్‌షా ప్రశ్నించారు.

## వారిద్దరూ రాహుల్‌ని ఆటలో

### అరటిపండుగా మార్చారు కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు



**హైదరాబాద్, ఆగస్టు25:** బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు.సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు.పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని హెచ్చరించారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# నాగారం సాయికృష్ణ కాలనీ పార్క్ కబ్జాల చెర నుండీ విడిపించండి









**- ప్రజావాణి లో కంప్లైంట్ చేసినా కాలనీ కమిటీ**

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ సాయి కృష్ణ కాలనీకి చెందిన పార్కు స్థలాలు కబ్జా కావడం జరిగింది. ఈ విషయాన్ని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ప్రజావాణి లో కంప్లైంట్ చేశారు.కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి ప్రజావాణిలో కబ్జాకు గురైన పార్కు స్థలాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ రవి నాయక్, జనరల్ సెక్రెటరీ గణేష్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, మాధవరెడ్డి కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# తిరుమల పేపర్ పరిశ్రమ నుండి బూడిద వర్షం











**- పంట పొలాలను నాశనం చేస్తున్న నల్లటి బూడిద వర్షం**

**- పలుమార్లు చెప్పిన పట్టింపు లేని యజమాన్యం**

**- అధికారులకు ఫిర్యాదు చేసిన డోంట్ కేర్ అంటున్న పిసిబి అధికారులు**

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: ఆగస్టు 25 ( సిరి న్యూస్ )**
తిరుమల పేపర్ పరిశ్రమ నుండి బూడిద వర్షం కురిపిస్తున్న పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న అధికారులు లబోదిబోమంటున్న రైతన్నలు గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలోని తిరుమల పేపర్ మిల్ పరిశ్రమలో నుండి బూడిద ధూళి నల్లటి పొగ ఎదోచ్ఛగా బయటకు ఎద జల్లుతుంది చిన్నపాటి వర్షానికి రసాయన ద్రవ్యాలు వర్షపు నీళ్లతో పక్కనే ఉన్న పంట పొలాల్లోకి ఏదేచ్ఛగా వదులుతున్నారు రాత్రి పగలు పరిశ్రమ నడవడంతో పక్కనే ఉన్న పశువుల పాలల్లో బూడిది ఎదజిల్లుతుంది పశువులు మేత మేయాలన్న కురుస్తున్న బూడిద దూది నల్లటి పొగ వల్ల పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయి తిరుమల పేపర్ పరిశ్రమ మంబాపూర్ గ్రామానికి సంబంధించిన పటేల్ చెరువుకి ఆనుకొని ఉండడం వల్ల పరిశ్రమలోని బూడిద చిన్నపాటి వర్షానికి వర్షపు నీళ్లతో బూడిద కలీషితమై పటేల్ చెరువులోకి ప్రవహిస్తుంది అందులో ఉన్న చాప పిల్లలు చెరువుకిందున్న పంట పొలాలు నాశనం అవ్వడానికి ఎక్కువగా మొగ్గు చూపుతుంది గ్రామంలోని పశువులు వివిధ రకాల జీవాలు చెరువులోని నీళ్లు తాగి అస్వస్థకు గురవుతున్నాయి అంతేకాకుండా పరిశ్రమ రాత్రింబవలు నడపగా పరిశ్రమ నుండి నల్లటి బూడిద పొగ గ్రామంలోని ఇంటి బయట ఉన్న నీళ్ల డ్రమ్ములలో బయట ఆరేసిన బట్టల మీద తెల్లగా ఉన్న బట్టలు నల్లగా మారిపోతున్నాయి ప్రజలకు ఈ నల్లటి బూడిద వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు ఆ నల్ల దుమ్ము దూళి వల్ల చిన్న పిల్లలకు వృద్ధులకు దగ్గు దమ్ము లాంటి సమస్యలు ఎదురవుతున్నాయి బూడిద శరీరంలోకి వెళితే ఎక్కువగా ఊపిరి తిత్తులు సంబంధిత వ్యాధులు వల్ల ఆరోగ్యం దెబ్బ తీస్తుంది అని తెలిపారు తిరుమల పేపర్ పారిశ్రామ్మపై ఉన్నత అధికారులు పీసీబీ తగు చర్యలు తీసుకోవాలని రైతులు తెలిపారు.

# గణేష్ మండపాల నిర్వహణ సజావుగా జరిగేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలి



**- శంకర్ పల్లి ఇంచార్జ్ ఎంపీడీవో గోపాలకృష్ణ**

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
శంకర్ పల్లి మండలంలోని గ్రామాలలో గణేష్ మండపాల నిర్వహణ సజావుగా జరిగేలా గ్రామపంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని శంకర్ తల్లి ఇంచార్జ్ ఎంపీడీవో గోపాలకృష్ణ సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వినాయక మండపాలు వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మంటపాల వద్ద పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రసాదాలు పంపిణీ చేసిన తర్వాత ఆ వ్యర్థాలు మండపాల చుట్టూ ఉండకుండా చూడాలన్నారు. గణేష్ నిమజ్జనాలు జరిగే చోట్లను పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనానికి ముందుగానే కుంటలు, చెరువులు, వాగులను పరిశీలించి బారికేట్లు అవసరం ఉంటే ఏర్పాటు చేయాలని చెప్పారు. గ్రామాలలో వనమహోత్సవం కార్యక్రమాలు ఆగస్టు 31వ తేదీ వరకు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు గడువులోగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విధి నిర్వహణలో అధికారులు అలసత్వం చేయకూడదని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ గిరిరాజు, ఏపీవో నాగభూషణం ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో టీవీ ఆర్టిస్ట్ అయ్యప్ప రంజిత్ ప్రత్యేక పూజలు



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:** శంకర్ పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం టీవీ ఆర్టిస్ట్ అయ్యప్పరంజిత్ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకరరాజు, చైర్మన్ గోపాల్ రెడ్డిలు ఆయనను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా టీవీ ఆర్టిస్ట్ మాట్లాడుతూ మరకత లింగాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలియజేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, అన్నదాన కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్, కమిటీ సభ్యులు ఉన్నారు.

# అంతప్ప గూడ- సంకేపల్లి గ్రామాల మధ్య రోడ్డుకు ఇరువైపు పెరిగిన చెట్లను తొలగించిన మాజీ ఎంపీటీసీ మేఘన సంజీవరెడ్డి



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:** శంకర్ పల్లి మండలం లోని అంతప్ప గూడ– సంకేపల్లి గ్రామాల మధ్య రోడ్డుకు ఇరువైపులా అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలను అంతప్ప గూడ మాజీ ఎంపీటీసీ మేఘన సంజీవరెడ్డి సోమవారం జెసిపి తో సొంత డబ్బులు ఖర్చు చేసి తొలగించారు. గ్రామాలకు ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు రావడానికి ఈ చెట్లు అడ్డంగిగా ఉండేవి. చెట్లను తొలగించడం వల్ల వాహనాలు రాకపోకలు సజావుగా జరుగుతాయని సంజీవరెడ్డి తెలిపారు. రోడ్డుకు అడ్డంగా చెట్లు ఉండడం వల్ల గతంలో ప్రమాదాలు జరిగాయని చెప్పారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ పెంటయ్య, యు. బాలరాజు, ఎస్. వెంకటేష్, ఎం. వెంకటేష్ పాల్గొన్నారు.

# కాలనీ వాసులకు వినాయక మండపాన్ని అందుబాటులోకి

**- తెచ్చినా ప్రజా ప్రతినిధులు**



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాల్టీ పరిధిలో మల్లికార్జున నగర్ కాలనీ లో నూతన వినాయక మండపాన్నీ మాజీ కౌన్సిలర్ పంగ హరి బాబు, మాజీ వార్డు నంబర్ సాయినాథ్ గౌడ్,ప్రారంభించారు. కాలనీ వాసులకు మండపాన్ని వినియోగం లోకి తెచ్చినందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో నిమల శ్రీనివాస్ మాజీ వార్డు నంబర్, బండారి శ్రీకాంత్ యాదవ్, మరియు కాలనీ ప్రెసిడెంట్ కిస్టిన్నగారి రవి,వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ , జనరల్ సెక్యూరిటీ మచరయ్య, జాయింట్ సెక్రటరీ, ట్రెజర్, డి.కృష్ణ, ఆర్గనైజేషన్ సీక్రెట్ ప్రకాష్ కుమార్ కాలనీ వాసులు తదితరులు పాల్గొనారు.

# ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ళ నరసింహను పరామర్శించిన

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబాయ్య**


**షాద్ నగర్ ఆగస్ట్25:**షాద్ నగర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ తండ్రి పెంటనోళ్ల బాలకిష్టయ్య ఈరోజు తెల్లవారుజామున మృతి చెందారు. వారి ఆత్మకు శాంతి కలగాలని హ భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో.ప్రశాంత్ ముదిరాజ్ బండ రమేష్. మాణిక్యం శ్రీనివాస్ శ్రీకాంత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీకి సురావరం సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు

**సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**

**మరిపెడ :**మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మున్సి పాలిటీలో పరిధిలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర సిపిఐ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యుడు సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు అని సుధాకర్ రెడ్డి మృతికి సిపిఐ మరిపెడ మండలం సహాయ కార్య దర్శి ఎండి అబ్దుల్ రషీద్ అధ్యక్షత సిపిఐ మరిపెడ మండల సమితి తరపున సుధాకర్ రెడ్డి మృతికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండి ఏఐఎస్ఎఫ్ ఏ వై ఎస్ ఎఫ్ నుండి అంచలంచెలుగా జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగి పేదల పక్షాన నిరంతరం ప్రజా ఉద్యమాలపై గల మెచ్చిన నేత మృతి ఈ లోకానికి వామపక్ష కమ్యూనిస్టు పార్టీలకు సిపిఐ పార్టీకి తీరనిలోటని సురావరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ఆయన యొక్క లక్ష్యాలను సిపిఐ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## జాయ సేనాపతి చారిత్రక కాల్పనిక నవల



ఏకవీరాదేవి పూజకోసం కేతకిపురానికి వెళ్లిన రుద్రమదేవిపై ముసుగు వీరుల బృందం దాడిచేసింది. అదే సమయంలో ఓరుగల్లులో నూ కలకలం రేగింది. సైన్యంలో ఓ వర్గం తిరుగుబాటు చేసిందన్న వార్త నగరంలో వ్యాపించింది. ముసుగులతో ఉన్న కొందరు దుండగులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈ హఠాత్పరిణామానికి పౌరులు బిత్తరపోయి చూస్తూ.. అప్పుడప్పుడే అర్థం చేసుకుంటున్నారు. అది సైనిక తిరుగుబాటు అని. అయితే, ఈ దారుణానికి నాయకుడు ఎవ్వరో ఎవ్వరికీ తెలియడం లేదు. కోట మహాద్వారాలు ఒక్కటొక్కటిగా మూసుకుపోతున్నాయి. ఏ కోటలోని వారు ఆ కోటలోనే బందీలుగా ఉండిపోతున్నారు. ద్వారాలన్నీ మూసుకుపోవడంతో వీధులలోని పౌరులు గందరగోళమై.. భయంతో అరుస్తూ పరుగులు పెడుతున్నారు. సైనికులు, రక్షకభటులు ఎవ్వరూ కనిపించడం లేదు. కనిపించిన సైనికులు, గూఢచారులు అంతా వాళ్లతోనే ఉన్నట్లు.. ఆ ముష్కరుల వెంట కనిపిస్తున్నారు. మొత్తంగా అనుమకొండ పట్టణమంతా ఎవరో తెలియని ఓ ముసుగు ముష్కరుల అధీనంలోకి వెళ్లిపోతోంది. వాళ్లు ఎవరో.. అందరినీ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రాజప్రాసాద రాజప్రాసాదం దగ్గర అంతా నిర్మానుష్యం.. అంతఃపురంలో ఉన్న గణపతిదేవ దంపతులకు ఏమీ తెలిసే అవకాశం లేకుండా.. దుండగులు రాజప్రాసాద ద్వారాలను కూడా తమ చేతుల్లోకి తీసుకున్నారు. అడ్డువచ్చిన రక్షకభటులను చంపివేశారు. పురవీధిలోని తన నివాసంలో ఉన్న జాయసేనాపతికి బయట కలకలం వినిపించింది. వెంటనే గవాక్షంనుండి చూశాడు. కొందరు ముసుగ ువీరులు అశ్వాలపై తిరుగుతూ.. కత్తులు ఝళిపిస్తూ ప్రజలను భయపెట్టడం కంటపడింది. రక్షకభటులు లేకపోవడం చూసి మనసు కీడు శంకించింది. వీధిలో ఏదో జరుగుతోంది. సాధారణ పౌరులను ఎవరో భయపెట్టి ఏదో చేస్తున్నారు. చురుగ్గా కదిలాడు. దగ్గరున్న ఆయుధాలను అందుకున్నాడు. చురక, ఖడ్గం, కరవాలం, శిరస్త్రాణం, బరిసె, డాలు, అంబులపొది, విల్లు అతివేగంగా శరీరానికి అమర్చుకుని భవంతి వెనగ్గా బయటకు వచ్చాడు. విక్రమ వీపు తట్టి కళ్లెం పట్టి వేగంగా అధిరోహించి వీధిలోకి వచ్చాడు. దగ్గరలో ఎదురైన ముసుగువీరుణ్ని కత్తి చూపి బెదిరించాడు. "ఎవరు మీరు.. ఏమిటి జరుగుతోంది?" "రుద్రమ మరణం. మురారిదేవుని విజయం. అడ్డొచ్చిన ఎవరికైనా స్వర్గం.." వాడి మాట పూర్తి కాలేదు. తల ఎగిరి ఆవలగానున్న ఆయన నివాసం మొదటి అంతర్వుపై పడింది. రక్తం కారుతున్న కరవాలాన్ని ఝళిపిస్తూ.. క్రోధావేశంతో వికటాట్టహాసం చేశాడు జాయసేనాపతి. అదొక యుద్ధనినాదం.. ఆంధ్రనగరి మొత్తం ప్రతిధ్వనించింది. అది విన్న పౌరులు ధైర్యంగా పెద్దపెట్టున అరుస్తూ ఆయన దగ్గరకు పరుగులు తీస్తూ వస్తున్నారు. "ఏమైంది.. ఏమైంది..అందరూ ప్రశ్నించేవారే.. జవాబులే లేవు. క్షణక్షణానికి విషయం అర్థం అవుతోంది. కాకతీయ రాజధానిలో తిరుగుబాటు!! సూత్రధారి మురారిదేవుడు! మురారి ఎంత ద్రోహానికి సిద్ధమయ్యాడు? తిరుగుబాటు లేవదీశాడు. ఊహాతీతం ఆ మేనమామకు. తను ఎప్పుడూ చూడనిది, విననిది ఈ ముదిమి వయసులో చూస్తున్నాడు. 'జరగనివ్వను. నా బొందిలో ప్రాణం ఉండగా గణపతిదేవుని మాటకు ఎదురు ఎవ్వరు చెప్పినా బ్రతకనివ్వను..' పరుగులు పెడుతున్న పౌరులు.. భయంతో ఏడుస్తున్న పిల్లాజెల్లా.. వణకుతున్న ముసలీముతకా.. వీధి అంతా ఒక్కసారి చూసుకుని తన ధ్యేయం నిర్ధారించుకున్నాడు. ఆకాశం దద్దరిల్లేలా మళ్లా సింహనాదం చేశాడు జాయపుడు. "పౌరులా రా.. రండి బయటకురండి. పురుషులు, స్త్రీలు.. అంతా.. అందరూ రండి. కత్తులతో కర్రలతో రండి. పిలుస్తున్నవాడు జాయతిరుగుబాటు లేవదీశాడు. ఊహాతీతం ఆ మేనమామకు. తను ఎప్పుడూ చూడనిది, విననిది ఈ ముదిమి వయసులో చూస్తున్నాడు. 'జరగనివ్వను. నా బొందిలో ప్రాణం ఉండగా తిరుగుబాటు లేవదీశాడు. ఊహాతీతం ఆ మేనమామకు. తను ఎప్పుడూ చూడనిది, విననిది ఈ ముదిమి వయసులో చూస్తున్నాడు. 'జరగనివ్వను. నా బొందిలో ప్రాణం ఉండగా సేనాపతి.. మీకు నేనున్నాను అండగా..అంతే.. అతని గొంతు గుర్తించి బిలబిలమం టూ చాలామంది బయటకు వస్తున్నారు. కత్తులతో కర్రలతో మగవాళ్లు.. రాళ్లతో పిల్లలు.. కారంపొడి పిడికిళ్లతో పట్టిన స్త్రీలు.. విక్రమ వెంట వందలాదిగా పౌరులు.. పరుగులు పెడుతూ.. పోయిపోయి రాతికోట మహాద్వారం వద్దకు వెళ్లారు. అక్కడ ఇనగాల కాచయరెడ్డి ముందుండగా వెంట కొందరు ముసుగు దుండగులు.. గర్జించాడు జాయసేనాపతి.

"ఎవడ్రా నువ్వు? ద్వారం ఎందుకు మూశావ్? ద్వారం తెరువు. లేకుంటే నీ కోసం నరక ద్వారాలు తెరిచే ఉన్నాయి. లిప్తకాలంలో పంపిస్తాను.."జై మురారిదేవా! ఆడదానికి చక్రవర్తి సింహాసనం ఇస్తే సహకరించిన నువ్వా ఓ కాకతీయ యోధుడివా!? జాయసేనాపతీ.. ముందు నన్ను గెలువు. ఆనక ద్వారం తెరుచుకో.." అంటూ కత్తి విసిరాడు జాయుని పైకి. కేవలం రెండుమూడు కత్తిప్రహారాలు మాత్రమే అతను చెయ్యగలిగాడు. నాలుగో ప్రహారానికి అతని తల తెగిపడింది. ఉద్వేగంతో ఊగిపోతున్న పౌరులంతా జయజయ ధ్వానాలతో ద్వారం తెరిచారు. "జై కాకతమ్మా! జై గణపతిదేవా.." గర్జిస్తూ పదేపదే స్మరిస్తున్నాడు జాయుడు.

క్షణక్షణానికి ఆయన శక్తియుక్తులు సమీకృతమవుతున్నాయి. ఎప్పుడో యాభై ఏళ్లనాటి పిఠాపుర యుద్ధం గుర్తుకొస్తోంది. అది తొలి యుద్ధమైతే ఇది తుది సమరమని మనసు చెబుతోంది. జాయసేనాపతితో కలిసి పౌరబృందమంతా కోట మరో ద్వారం వైపు పరుగులు పెట్టారు. "పౌరులారా.. బయటకు రండి. కత్తులు కర్రలతో దూకండి. కాకతీయ సామ్రాజ్యానికి ముప్పు వాటిల్లింది. మన ఇంటిని మనమే తగలబెట్టుకునే దుర్మార్గులు దాపురించారు. వారిని నరికివేయాలి. నేను జాయసేనాపతిని. పిలుస్తున్నాను రండి. మీ ముందు నేనున్నాను.." గొంతెత్తి స్థిరంగా పిలుస్తున్నాడు.. పిలుస్తున్నాడు.. పిలుస్తూనే ఉన్నాడు. అక్కడున్న పౌరులు జాయసేనాపతిని చూసి ఉద్వేగంతో నినాదాలు చేసుకుంటూ వెంట వస్తున్నారు. మరో కోట గవనికోట ప్రాకారద్వారం వద్ద అదే దృశ్యం. ఇక్కడ ఉన్నది ముమ్మిడి బసవ!పౌరులు బిలబిలవంటూ బయటకు రావడం.. ముసుగు దుండగులపై దూకుడుగా దాడి.. ఒక్కొక్క ద్వారంవద్ద ఒక్కొక్క దుండగుడైన సేనాని ఉన్నాడు. వీళ్లంతా మురారి బృందం. అసలు వాడెక్కడ? వీళ్లు రాజప్రాసాదంలోకి పోయి గణపతిదేవుడికి, తిరుగుబాటు లేవదీశాడు. ఊహాతీతం ఆ మేనమామకు. తను ఎప్పుడూ చూడనిది, విననిది ఈ ముదిమి వయసులో చూస్తున్నాడు. 'జరగనివ్వను. నా బొందిలో ప్రాణం ఉండగా రుద్రమకు ప్రమాదం తలపెట్టలేదు కదా?! ద్వారాలు ఎందుకు మూశారు.. రుద్రమ కోట బయట ఉన్నదా.. ఆమె కేతకిపురం వెళ్లే సమయం ఇదే. అంటే ఆమెను బయట ఉంచి ద్వారాలు మూసి ఆమెను బయటే సంహరించే కుట్రలు చేశారా.. ఆమె మరణిస్తే ప్రయోజనం ఎవ్వరికి??.. మురారికే కదా. సందేహం లేదు. వాడే ద్రోహి!!ఒక ద్వారంవద్ద జాంబయరెడ్డి, మరోద్వారం వద్ద మాచప, వద్ద సాంబనాయడు, తర్వాత సారంగదేవుడు..

చివరగా మురారి దేవుడు! పక్కన హరిహరుడు ఎంత పెద్దకుట్ర పన్నాడు మురారి?!

జాయసేనాపతి ఒక్కొక్క ద్వారం వద్ద ఉన్న సేనానిని చంపుతుంటే.. వెంట వస్తోన్న జనవాహిని ఆ ద్వారం తెరుస్తున్నారు. చివరి ద్వారం దగ్గరకు వెళ్లేసరికి అశేష పౌరసైన్యం అయ్యింది. అక్కడున్న మురారి.. జాయసేనాపతిని, తిరుగుబాటు లేవదీశాడు. ఊహాతీతం ఆ మేనమామకు. తను ఎప్పుడూ చూడనిది, విననిది ఈ ముదిమి వయసులో చూస్తున్నాడు. 'జరగనివ్వను. నా బొందిలో ప్రాణం ఉండగా ఆయన వెంట ఉన్న పౌరులను చూసి తత్తరపడ్డాడు. "మామా.. అనుకున్నాను. ప్రజల్ని మభ్యపెట్టి తీసుకవచ్చేది మీరే అనుకున్నాను. మీ మేనల్లుడిని కనికరించండి. తప్పులు మన్నించండి. ఇంతకంటే మార్గం లేకపోయింది. అవతల ఆ ద్రోహి రుద్రమాంబ మరో లిప్తకాలంలో నా వీరుల చేతిలో చావబోతోంది. మీరూ, నేనే ఈ కాకతీయ సామ్రాజ్యానికి దిక్కు.. 'హరిహరుడు అన్నాడు.."జాయ సేనాపతి.. ఆలోచించండి మామా! మురారిని కనికరిం చండి. అసలు రుద్రమ ముత్తుకూరు యుద్ధం లోనే చావాలి. ఆ యుద్ధంలో ఆమె చస్తే మురారికి అడ్డు ఉండదని ప్రణాళిక వేశాం. అలాగే ఓడిపోయింది. కానీ, చావలేదు. ఆఖరి క్షణంలో ప్రసాదిత్యుడు రక్షించాడు. కానీ ఇక్కడ, ఇప్పుడు ఆమెను కాపాడేవాడే లేడు. దయచేసి అర్థం చేసుకోండి మామా..' '"మామా.. ఈ మేనల్లుడిని కనికరించి అర్థం చేసుకోండి..విక్రమ ముందు మోకాళ్లపై కూర్చుని చేతులు జోడించాడు మురారి.

దిగ్భ్రమతో చూస్తున్నాడు జాయసేనాపతి.

# నాగారం లో బీరప్ప గుడి స్థలం కబ్జా

# బిజ్జ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా

**- పార్క్ కబ్జాల పై మేము ఏమీ చేయలేము కమిషనర్ భాస్కర్ రెడ్డి**

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**

మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ 14వ వార్డు రామకృష్ణ నగర్ కాలనీలోని బీరప్ప గుడి స్థలం కబ్జా వ్యవహారం ఉద్రిక్తతకు దారి తీసింది. మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. సర్వే నంబర్లు 64, 66, 74, 75, 76, 77లోని 529 గజాల గుడి స్థలాన్ని అక్రమంగా ఆక్రమించారని ఆందోళనకారులు ఆరోపించారు. గతంలో పంచాయతీ, మున్సిపాలిటీ హద్దుల్లో అనేకసార్లు జరిగిన ఆక్రమణలను అధికారులు కూల్చివేశారని, కానీ ఇప్పుడు కబ్జాదారులకు మద్దతుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గుడి స్థలంతో పాటు రోడ్లు, పార్కు స్థలాలు కూడా ఆక్రమణకు




గురవుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు నెలల క్రితం చేసిన ఫిర్యాదుపై స్పందించకపోవడమే కాకుండా, పార్కు కబ్జాలపై 'మేము ఏమీ చేయలేం' అని మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారని ఆరోపించారు. దీంతో ఆందోళనకారులు 'కమిషనర్



డౌన్ డౌన్' నినాదాలు చేస్తూ, వెంటనే గుడి స్థలంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, బీజేపీ యువజన నాయకుడు కొకుట్ల రాహుల్ రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ రామకృష్ణ యాదవ్, యాదగిరి, సంతోష్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణ పనులు

# పరిశీలించిన ఎమ్మెల్యే జిఎమ్ఆర్

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ పరిధిలో జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులను సోమవారం సాయంత్రం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. రహదారి విస్తరణలో భాగంగా. జాతీయ రహదారిపై గల మహనీయుల విగ్రహాల తరలింపు పై ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులతో చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శాసనమండలి మాజీ ప్రోటెమ్ స్పీకర్ భూపాల్ రెడ్డితో విగ్రహాల తరలింపు పై ఎమ్మెల్యే జిఎంఆర్ చర్చించారు. మహాత్మా గాంధీ విగ్రహాన్ని డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలోకి తరలించినట్లు తెలిపారు.





# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

**- చెట్లమొక్కలు నాటండి వాతావరణాన్ని కాపాడండి**

**- కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్.**

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సూచనల మేరకు సదాశివపేట మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పాల్గొని చెట్ల యొక్క ప్రాముఖ్యత గురించి, చెట్లు లేనిది మనిషి యొక్క మనుగడ లేదని కొనియాడుతూ సదాశిపేట మున్సిపల్ కార్యాలయం వారు ఇచ్చే మొక్కలను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఇంటింటా మరియు మన చుట్టుముట్టు పరిసరాల్లో మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించే విధంగా పచ్చదనాన్ని పెంపొందించడం



మనందరి బాధ్యతని తెలియజేశారు. ఇట్టి తరుణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వుల మేరకు బాధ్యతాయుతంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా ప్రజల సంక్షేమం కోసం, ప్రజల అవసరాల నిమిత్తం కోసం మెరుగైన మౌలిక



సదుపాయాలు అందించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ గడీలఆశిరెడ్డి లక్ష్మణ్ మున్సిపల్ కార్యాలయ వార్డ్ ఆఫీసర్ దశరథ్ గోపాల్ రెడ్డి మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# గీతంలో మెగా రక్తదాన శిబిరం



**- బ్రహ్మకుమారీస్, భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణ %-% 160 మంది రక్తదానం**




**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**

బ్రహ్మకుమారీల మాజీ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రాజయోగిని దాది ప్రకాశమణిజీ 18వ పుణ్యతిథిని సార్వత్రిక సోదర దినోత్సవం (యూనివర్సల్ బ్రదర్ హుడ్ డే)గా జరుపుకుంటారు. భారతదేశం, నేపాల్ లలో లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించి, గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించాలని బ్రహ్మకుమారీస్ సంకల్పించారు. ఇందులో భాగంగా, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం (25-8-2025న) మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. బ్రహ్మకుమారీలు (చందానగర్ శాఖ), సోషల్ సర్వీస్ వింగ్ (ఆర్ఈఆర్ఎఫ్), భారతీయ రెడ్ క్రాస్ సొసైటీల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, సమాజ హితం కోరుతూ చేసే నిస్వార్థ చర్యగా వారు అభివర్ణించారు. ప్రాణాలను కాపాడడంలో, సమాజంలో కరుణ, బాధ్యతాయుత స్ఫూర్తిని పెంపొందించడంలో స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే ఈ కార్యక్రమంలో దాదాపు 160 మంది స్వచ్ఛంద సేవకులు (గీతం విద్యార్థులు) రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు. రక్తదాతలకు బ్రహ్మకుమారీలు ప్రశంసా పత్రాలను, రిఫ్రెష్ మెంట్లను అందజేశారు. ఈ శిబిరంలో బ్రహ్మకుమారీస్ సిస్టర్స్, రెడ్ క్రాస్ వైద్యులు చురుకుగా పాల్గొని, రక్తదానం చేయడానికి విద్యార్థులను ప్రేరేపించారు. వైద్య నిపుణుల ప్రకారం, ఒక యూనిట్ రక్తం ముగ్గురి నుంచి నలుగురి ప్రాణాలను కాపాడుతుందని, ఒకటి రెండు రోజులలో శరీరం కొత్త రక్తాన్ని నింపుకుని దాతలను తాజాగా, ఆరోగ్యంగా ఉంచుతుందన్నారు. రక్తదానం ఇనుము స్థాయిలను నియంత్రించడంలో సాయపడుతుందని, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని తెలిపారు. రక్తదానానికి ముందు ఉచిత ఆరోగ్య పరీక్షలు (రక్తపోటు, హిమోగ్లోబిన్ వంటివి) ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడంలో సాయపడతాయన్నారు. అంతేగాక, దాతలు అంతర్గత శాంతి, సంతృప్తి, ఆనందాన్ని అనుభవిస్తారని నిపుణులు పేర్కొన్నారు.

# విద్యార్థిపై లాఠీ పడితే తెలంగాణ సమాజం ఊరుకోదు



హైదరాబాద్, ఆగస్టు 25: ఉస్మానియా యూనివర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల ముందస్తు అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ఖండించారు. ఇది అప్రజాస్వామికమని. పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్క విద్యార్థిపై పోలీసులు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని ప్రభుత్వాన్నిహెచ్చరించారు. అందుకేనా.. విద్య, హోమ్ శాఖలను మీ వద్ద పెట్టుకున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు సూటిగా ప్రశ్నించారు. ఒక్క విద్యార్థులే కాదు.. యావత్ తెలంగాణ సైతం మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తుందని గుర్తు చేశారు. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి సీఎం రేవంత్ రెడ్డి తీసుకు వచ్చారని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు నియామక పత్రాలు ఇవ్వడం.. అలాగే కేసీఆర్ హయాంలో ఉస్మానియా యూనివర్సిటీలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప గత 22 నెలలుగా నువ్వు చేసింది ఏముందంటూ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు నిప్పులు చెరిగారు. జాబ్ క్యాలెండర్‌ను.. జాబ్ లెస్ క్యాలెండర్‌గా చేశారంటూ వ్యంగ్యంగా అన్నారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని చెప్పి మోసం చేశారని.. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేశారని.. అలాగే 22 నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు నిప్పులు చెరిగారు.నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నావంటూ సీఎం రేవంత్ రెడ్డిపై విరుచుకు పడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్ల దీస్తున్నావన్నారు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరన్నారు. ఇనుప కంచెలు, బ్యారికెడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరని స్పష్టం చేశారు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరని చెప్పారు.ఉస్మానియా విద్యార్థిలు, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తారన్నారు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడిక్కడ నిలదీస్తారని స్పష్టం చేశారు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు హరీష్ రావు తెలిపారు.అయితే సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో పలు భవనాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అలాగే యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఆందోళనకు దిగే అవకాశముందని పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీంతో యూనవర్సిటీలో భారీగా విద్యార్థులు, నిరుద్యోగులకు పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తన ఎక్స్ ఖాతా వేదికగా పై విధంగా స్పందించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రభాకర్‌రావు బెయిల్ పిటిషన్‌పై మరోసారి విచారణ



హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకరరావు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు కు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూత్ర, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు చెప్పారు.అయితే ఎన్నిసార్లు పిలిచినా తన క్లయింట్ దర్యాప్తునకు హాజరైనట్లు ప్రభాకరరావు తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు కోర్టుకు వెల్లడించారు. ఇదిలావుంటే ప్రభాకర్‌రావు ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని ప్రభుత్వ తరపు న్యాయవాది లూత్ర చెప్పారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని తెలిపారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్ని చెప్తానని విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు.మరోవైపు ప్రభాకరరావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్టాప్ కూడా అదే స్థితిలో ఉందని, అందులో ఎలాంటి డేటా లేకుండా చేశారని చెప్పారు. వాదనలు విన్న జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం కేసు విచారణను నాలుగు వారాలపాటు వాయిదా వేసింది. ప్రభుత్వం మారిన తర్వాత ఇవన్నీ బయటకు వచ్చాయి కదా అని జస్టిస్ నాగరత్న అన్నారు.ప్రభాకరరావు దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని మరోసారి ఆదేశించారు. దర్యాప్తు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి మరో నాలుగు వారాల సమయం ఇచ్చారు.

# 15 రోజుల్లో కోదండరామ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ సీఎం రేవంత్ సంచలన ప్రకటన



హైదరాబాద్, ఆగస్టు 25: ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీ చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ.కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు రేవంత్ రెడ్డి. అయినా.. మీకు ఎందుకంత శునకానందం అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నరసింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులేనన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి సైతం ఈ యూనివర్సిటీ విద్యార్థేనని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలల్లో ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే అని తెలిపారు. చదువుతోపాటు పోరాటాన్ని సైతం నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని అభివర్ణించారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీనే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు రేవంత్. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీకి విచ్చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి సంబంధించిన పలు నూతన భవనాలను ప్రారంభించారు. అలాగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.వారి ఎమ్మెల్సీలు రద్దు చేసిన సుప్రీంకోర్టు..ఎమ్మెల్సీలు ప్రొ.కోదండ రామ్, అమీర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరినీ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయ ణలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ.కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ దోపిడీపై ఏఐసీసీ ఎందుకు మౌనంగా ఉంటుంది : మన్నె క్రిశాంక్



హైదరాబాద్ : కడుపు కట్టుకుని హామీలు అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డిచెప్పారు. ఇప్పుడు నన్ను కోసుకుతిన్నా పైసలు లేవని సీఎం అంటున్నారు . సీఎం సకుటుంబ సపరివారాన్ని కోస్తే పైసలు బయటకు వస్తాయని బీఆర్ఎస్ నేత డాక్టర్ మన్నె క్రిశాంక్ అన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో సీఎం రేవంత్ పై నిప్పులు చెరిగారు. షాడో సీఎంగా రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి వ్యవహరిస్తున్నారు. కొండల్ రెడ్డి ఫోర్త్ సిటీలో బిజీగా ఉన్నారు. అమెరికా వరకు సీఎం వెళ్లి సొంత తమ్ముడు జగదీశ్వర్ రెడ్డి కంపెనీతో ఒప్పందం చేసుకున్నారు.ఇప్పటివరకు ఒక్క పైసా అయినా పెట్టుబడులు పెట్టారా లేదా అని క్లారిటీ లేదన్నారు. రెండు సంవత్సరాల నుంచి రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ యాడ్స్ అన్ని రేవంత్ రెడ్డి మరో సోదరుడు కృష్ణారెడ్డి కనుసన్నల్లో నడుస్తున్నాయని ఆరోపించారు. యాడ్స్ రూపంలో పోతున్న డబ్బులన్నీ రేవంత్ రెడ్డి సోదరుడి ఖాతాలోకి వెళ్తున్నాయి. రేవంత్ రెడ్డి అల్లుడు సత్యనారాయణ రెడ్డి కోసం లగచర్లలో గిరిజన రైతులపై లాఠీఛార్జ్ చేశారని మండిపడ్డారు.నేషనల్ హెరాల్డ్ పత్రికకు యాడ్స్..రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డికి అమృత్ టెండర్లు కట్టబెట్టారు. సృజన్ రెడ్డికి చెందిన యశోదా కంపెనీకి సింగరేణి కాంట్రాక్టులు అప్పగించారు. కాంగ్రెస్ కు అనుబందంగా ఉన్న నేషనల్ హెరాల్డ్ పత్రికకు తెలంగాణ నుండి యాడ్స్ ఇస్తున్నారని పేర్కొన్నారు. 1,137 కోట్ల కాంట్రాక్టు యశోదా కంపెనీకి ఇచ్చారు.రేవంత్ రెడ్డి ఎంపీగా, పీసీసీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు తిరిగిన ల్యాండ్ క్రూయిజర్ కారు కె.ఎల్.ఎస్.ఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పేరు మీద ఉంది.

# అందుకే కడియం అప్రూవర్‌గా మారారు: రాజయ్య



హైదరాబాద్, ఆగస్టు25: స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ మంత్రి తాటికొండ రాజయ్య మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరి సచ్చిన పాము అని.. అయినా తోక ఆడిస్తూనే ఉన్నారని ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఉందని ఉద్ఘాటించారు.స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కడియం శ్రీహరి స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో రాజయ్య మీడియాతో మాట్లాడారుకడియం మాటలను సాక్ష్యంగా తీసుకుని ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని సూచించారు. ప్రజల నుంచి వ్యతిరేకత తట్టుకోలేకనే.. కడియం అప్రూవర్‌గా మారారని సెటైర్లు గుప్పించారు. కడియంకు ఘన్‌పూర్ అభివృద్ధి ఇప్పుడు గుర్తొచ్చిందా? అని ప్రశ్నించారు. కడియంకు తన అభివృద్ధి తప్పా.. ఘన్‌పూర్ అభివృద్ధితో పనిలేదని విమర్శించారు. ఘన్‌పూర్‌లో కడియం మార్క్ ఎక్కడా కన్పించదని ఆరోపించారు. కడియం తనకు తాను రాజకీయ సమాధి కట్టుకున్నారని ఎద్దేవా చేశారు.బిడ్డను రాజకీయ వారసురాలని చేసుకోవటమే కడియం మార్క్ అని విమర్శించారు. కడియం శ్రీహరి అవినీతి తిమింగలమని.. బినామీల పేరుపై కోట్లు వెనకేసుకున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఫిరాయింపుల బరిలో కడియం ముందు వరుసలో ఉన్నారని ఆక్షేపించారు. రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై ఉందని.. లేకపోతే కోర్టు ధిక్కారణ కింద కోర్టుకు పోవాల్సి ఉంటుందని తాటికొండ రాజయ్య పేర్కొన్నారు.

# నీటిలో విషం కలిపిన టీచర్‌పై హత్యాయత్నం కేసు




భూపాలపల్లిటౌన్, ఆగస్టు 25: తాగునీటిలో విషం కలిపి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడిన భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయుడు పెండ్యాల రాజేందర్‌పై హత్యాయత్నం కేసు నమోదైంది. అతడిని పోలీసులు ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలనుసారం ఈ చర్యలు తీసుకున్నట్లు డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. మరోవైపు రాజేందర్‌ను ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ నెల 21 రాత్రి తాగునీటి ట్యాంకులో ఉపాధ్యాయుడు రాజేందర్ గడ్డి మందు కలిపినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.హాస్టల్ ప్రత్యేక అధికారిపై నెపాన్ని నెట్టేందుకు కుట్ర చేసినట్లు తేలింది.ఈ ఘటనలో 11 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకున్నారు. విద్యార్థులపై విష ప్రయోగానికి పాల్పడిన రాజేందర్‌ను కఠినంగా శిక్షించాలని మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అ?ధ్యక్షుడు దిలీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఓయూలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారు




హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శించారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే అందరికి ఆత్మీయత ఎక్కువ. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌సావాస దోషాలతో రేవంత్ రెడ్డి లైన్‌లో నడుస్తున్నారన్నారు. అప్పులపై స్పీకర్ అబద్దాలు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.3 లక్షల 50 వేల 520 కోట్లు అని పార్లమెంటులో కేంద్రమంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపి స్పీకర్ ప్రసాద్ కుమార్ సీఎం కావాలన్నారు.పార్లమెంట్‌లో రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి అప్పులపై సమాధానం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం యాదయ్య, శ్రీకాంతాచారి ఆత్మబలిదానాలు చేసుకుంటే రేవంత్ మాత్రం చంద్రబాబు నాయుడు సంకలో ఉన్నారని ఎద్దేవా చేశారు. నేను కుమార్‌ను ఓయూ వైస్ ఛాన్సలర్ ను చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఫ్యూడలిజం, భూస్వామ్య మనస్తత్వం బయటప డిందన్నారు. ఓయూలో కాళేశ్వరం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు . జీవో 29 పేరు మీద రేవంత్ రెడ్డి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు.కోర్టు తీర్పులను సీఎం అవమానిస్తున్నారుకోర్టుల్లో ఉన్న అంశాల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. కోర్టులను, కోర్టు తీర్పులను రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని సీఎం చేసేందుకు నిరుద్యోగులు బస్సులు వేసుకుని రాష్ట్రం మొత్తం తిరిగారు. 60వేల ఉద్యోగాలు రేవంత్ రెడ్డి గుర్తించిన ఉద్యోగాలా? సృష్టించిన ఉద్యోగాలా? అని ప్రశ్నించారు. హెచ్‌సీయూలో రేవంత్ రెడ్డి చంపింది ఏనుగులు, సింహాలను కాదు జింకలు, నెమళ్లను చంపారన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డికి భయం మొదలైంది.

# ఆదివాసి బాలికపై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి




కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 25 : ఆదివాసీ బాలికకు మద్యం తాగించి అత్యాచారం చేసిన ఆటో డ్రైవర్, ఇతర వ్యక్తులను అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పెద్దగ్రోని ఆదిలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కొత్తగూడెం ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన ప్రగతి శీల మహిళా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆదివాసి బాలిక బంధువుల ఇంటికి వెళ్లి వస్తూ తన రక్త సంబంధీకుల దగ్గరికి పోదామని కుంట బస్ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కొంతమంది ఆటోలో వచ్చి మాయమాటలతో ఆటోలో ఎక్కించుకుని మద్యం తాగించి బాలికపై అత్యాచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మహిళలు ఒంటరిగా పనులకు, బయటకు వెళ్లాలన్నా భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు నెలల పాప నుండి 60 ఏళ్ల వృద్ధుల వరకు అత్యాచారాలు, వేధింపులు, హత్యలు పెరిగిపోతున్నాయని, ఎంతోమంది మహిళలు వేధింపులకు గురై బయటకు చెప్పుకోలేకపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కల్తీ కోటమ్మ, వెంకటమ్మ, సంధ్య, రాధ, రమ్య, జానకి, మంగమ్మ, వనజ పాల్గొన్నారు.

# ఈగల్ టీం, పోలీసులు సంయుక్త ఆపరేషన్ రేవ్ పార్టీ ముఠా గుట్టు రట్టు



హైదరాబాద్, ఆగస్టు 25 : ఈగల్ టీం.. గచ్చిబౌలి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి రేవ్ పార్టీ భగ్నం చేశారు. మాదాపూర్ డీసీపీ వినీత్ దీనికి సంబంధించి మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ రైడ్ కు సంబంధించి డీసీపీ ఏమన్నారంటే, 'రాజేశ్వరి నిలయం అనే సర్వీస్ అపార్ట్మెంట్‌లో రైడ్ నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నాము. అరెస్ట్ అయిన వారిలో డ్రగ్ ఫెడ్లర్లు తేజ, విక్రమ్ తోపాటు, ముగ్గురు వినియోగదారులు నీలిమ, పురుషోత్తం, భార్గవ్ ఉన్నారు. ట్రాన్స్‌పోర్టర్ చందన్ కూడా వీరిలో ఉన్నారు. అని డీసీపీ చెప్పారు.నిందితుల నుండి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని, 20 గ్రాముల కొకైన్, 08 ఎక్ససీ పిల్స్, మూడు గ్రాముల ఎండిఎంఏ సీజ్ చేశామని డీసీపీ తెలిపారు. ఈ కేసులో బెంగళూరుకు చెందిన రాహుల్, మణిదీప్ ఇద్దరు పరారీలో ఉన్నారని డీసీపీ అన్నారు.'విక్రమ్, తేజ, నీలిమ డ్రగ్స్ ప్రొక్యూర్ చేసి గోవా, రాజమండ్రిలలో రేవ్ పార్టీలు నిర్వహించేవారు. తేజ న్యూ ఇయర్ సందర్భంగా గోవాలో ఒక రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. అందులో నీలిమ కూడా ఉన్నారు. పట్టుబడ్డ నిందితులు ప్రతిసారీ రేవ్ పార్టీకి రాహుల్ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసేవారు. ఈ కేసులో పట్టుబడ్డ డ్రగ్ ఫెడ్లర్ విక్రమ్.. మల్నాడు రెస్టారెంట్ సూర్యకు స్నేహితుడు.' అని డీసీపీ తెలిపారు.ఈ కేసులో మరో నిందితుడు మణిదీప్ డిప్యూటీ తహసిల్దార్ గా పని చేస్తున్నాడు. మణిదీప్ రాజమండ్రిలో ఉంటూ, రాజమండ్రితో పాటు గోవాలో పార్టీలు అరెంజ్ చేస్తాడు. రాజమండ్రిలో మణిదీప్‌కు సొంత ఫాంహౌస్ ఉంది. అక్కడ కూడా రేవు పార్టీలు ఏర్పాటు చేశాడు. నీలిమకు, తేజకు మణిదీప్ డ్రగ్స్ అలవాటు చేశాడు. విక్రమ్, నీలిమ ఐటీ ఉద్యోగులు.తేజకు క్లౌడ్ కిచెన్ బిజినెస్ ఉంది. బిజినెస్‌లో లాభాలు రాకపోవడంతో రేవు పార్టీ అరెంజ్ చేస్తున్నారు. బెంగళూరుకు చెందిన రాహుల్ కు నైజీరియన్ మైక్ డ్రగ్స్ సప్లయ్ చేసాడు. తేజా డబ్బులు ఇస్తే చందన్ డ్రగ్స్ తీసుకు వస్తాడు. బ్లూటో థియాన్ ఇంజెక్షన్ మాటున ఈ డ్రగ్స్ తీసుకు వచ్చారు.' అని డీసీపీ తెలిపారు.

# ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకు సుప్రీంలో ఊరట



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపై కానిస్టేబుల్ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఫరూక్ బాషా అనే సిఆర్‌పి ఎఫ్ కానిస్టేబుల్ దాఖలు చేసిన ఎఫ్ఐఆ ర్‌ను సోమవారం సుప్రీం ధర్మాసనం కొట్టివేస్తున్నట్లు తీర్పువెలు వరించింది. రఘురామ, అతడి కార్యాలయ సిబ్బంది దాడి చేశారంటూ కొన్నేళ్ల కిందట కేసు వేసిన పిటిషనర్ ఫరూక్.. ఈ కేసును తాను కొనసాగించుకోదలచుకోవడం లేదంటూ అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ అఫిడవిట్ పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ జెకె మహేశ్వరి ధర్మాసనం ఈ కేసును కొట్టివేస్తున్నట్లు తీర్పు ఇచ్చింది.

# ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్




**అమరావతి, ఆగస్టు25:** వినాయక చవితి సందర్భంగా కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పండుగను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో లోకేష్ మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 15వేల గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. గణేష్ ఉత్సవ పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ.25 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ భారం మొత్తాన్ని ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంది. రాష్ట్రంలోని కోట్లాదిమంది గణేష్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేష్ వినతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ప్రత్యేకంగా జీఓ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే దుర్గాదేవి మండపాలకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది.

# నారా లోకేష్ స్మార్ట్‌గా ఆలోచిస్తున్నారు



**విశాఖపట్నం, ఆగస్టు25 :** స్మార్ట్ నాయకుడు నారా లోకేష్ అని.. వారు ఆలోచనపరంగా స్మార్ట్‌గా ఆలోచిస్తున్నారని తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. (సోమవారం) విశాఖపట్నం లోని కొత్త గాజువాక 66 వార్డ్ కనితి రోడ్‌లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ ఏపీ వ్యాప్తంగా ఈరోజు చేపట్టామని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వంలో రేషన్ కార్డుపై ఆ నాయకుడు బొమ్మలు వేసుకున్నారని ధ్వజమెత్తారు. రేషన్ కార్డులపై, భూముల పట్టాలపై రాజముద్ర ఉండాలి.. తప్ప నాయకుడు బొమ్మలు ఉండకూడదని తెలిపారు. లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదవాడికి ఇచ్చిన రేషన్ సరుకులు వృథా చేయకూడదని పేర్కొన్నారు. రేషన్ సరుకులు పాదదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని పల్లా శ్రీనివాసరావు సూచించారు.

# ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుకు సుప్రీంకోర్టులో ఊరట



**అమరావతి :** ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఎంపీగా ఉన్న సమయంలో హైదరాబాద్‌లో ఆయనపై దాఖలైన కేసును కొట్టివేసింది. ఏపీ ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ బాషాపై దాడి చేశారని రఘురామ కృష్ణరాజుతో పాటు ఆయన కుమారుడు భరత్, కార్యాలయ సిబ్బందిపై గతంలో ఎఫ్ఐఆర్ దాఖలైంది. అయితే ఈ కేసును కొనసాగించాలని అనుకోవడం లేదంటూ కానిస్టేబుల్ బాషా ఇటీవల సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. ఆ అఫిడవిట్‌ను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ జేకే మహేశ్వరి ధర్మాసనం.. రఘురామపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

# యూరియా కొరత మంత్రి అచ్చెన్నాయుడు క్లారిటీ



**అమరావతి, ఆగస్టు25:** రాష్ట్రంలోని రైతులకు ఎరువుల కొరత ఉండదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయు డు హామీ ఇచ్చారు. 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అంచనా వేశామని, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని వివరించారు. యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎస్ఎస్‌పీ, కాంప్లెక్స్ కలిపి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు మంత్రి అచ్చెన్నాయుడు.ఎరువుల కొరత రాకుం డా 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ సిద్ధం చేశామని వెల్లడించారు. గోదావరి వరదలతో సమస్యలు తలెత్తినా, ఏపీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయని, 0.47 లక్షల మెట్రిక్ టన్నులు రాబోతున్నాయని వివరించారు. ఆగస్టులో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరాయని వెల్లడించారు మంత్రి అచ్చెన్నాయుడు.

# మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకరరావు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకరరావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. ప్రభాకరరావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు.డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు.ప్రభాకరరావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకరరావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు.విచారణ సందర్భంగా ప్రభాకరరావు తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు మాట్లాడుతూ.. అధికారులు ఎన్నిసార్లు పిలిచినా ప్రభాకరరావు దర్యాప్తునకు హాజరైనట్లు కోర్టుకు తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం కేసు విచారణ నాలుగు వారాలు వాయిదా వేసింది. 'ప్రభుత్వం మారిన తర్వాత ఇవన్నీ బయటకు వచ్చాయి కదా?' అని జస్టిస్ నాగరత్న అన్నారు. ప్రభాకరరావు దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని ధర్మాసనం మరోసారి ఆదేశించింది. దర్యాప్తు పూర్తి చేయడానికి ప్రభుత్వానికి మరో నాలుగు వారాల సమయం ఇచ్చింది.

# దేశంలో మోదీ పాత్రని ఆర్ఎస్ఎస్ పోషిస్తోంది రాజా సంచలన వ్యాఖ్యలు



**ప్రకాశం, ఆగస్టు25:** మోదీ ప్రభుత్వంపై సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రత్యర్థి పార్టీలే టార్గెట్‌గా ఈడీ, ఐటీలను బీజేపీ ప్రభుత్వం వాడుతోందని విమర్శించారు. దేశంలో ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగాలని.. బీహార్‌లో ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని చెప్పుకొచ్చారు. బీహార్‌లో ఎన్నికల కమిషన్ విధుల్లో ఫెయిల్ అయ్యిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఎన్నికలు జరగాల్సి ఉందని తెలిపారు. దేశంలో ప్రధాని మోదీ పాత్రని ఆర్ఎస్ఎస్ పోషిస్తోందని ఆరోపించారు. (సోమవారం) ప్రకాశం జిల్లాలో సీపీఐ నేత రాజా పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ ఎందుకు రాజీనామా చేశారో ఎవరికీ తెలియదని చెప్పుకొచ్చారు. ధన్‌ఖడ్ రాజీనామా వెనుక రాజకీయ వత్తిడిలు ఉన్నాయని ఆరోపించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి సీపీఐ మద్దతు ప్రకటించిందని స్పష్టం చేశారు. సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతిగా ఎన్నుకోవాలని కోరారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని విమర్శించారు. భారత్ – పాకిస్థాన్ యుద్ధం ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారని అన్నారు. యుద్ధం ఎవరూ ఆపారో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. భారత్‌పై ట్రంప్ టారిఫ్ వార్ ప్రకటించారని మండిపడ్డారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయొద్దని భారత్‌కి ట్రంప్ ఎలా చెబుతారని నిలదీశారు సీపీఐ నేత రాజా. సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీరని లోటని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై సుధాకర్ రెడ్డి జీవితాంతం పోరాటం చేశారని ఉద్ఘాటించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా సీపీఐ పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. నక్సలైట్ల పేరుతో గిరిజనులను అమిత్ షా చంపుతున్నారని ధ్వజమెత్తారు. అటవీ భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకే గిరిజన ప్రజలను చంపుతున్నారని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా సంచలన వ్యాఖ్యలు చేశారు.

# కృష్ణమ్మ రాకతో అమితోత్సాహం




**కుప్పం:** హంద్రీనీవా జలాలు కుప్పం చేరుకున్న హంద్రీ నీవా ద్వారా కృష్ణా జలాలు ఆనందంతో కుప్పం నియోజకవర ప్రజలకు, రైతులకు అనందం వెల కట్టలేనిదిగా మారింది. నీటి ప్రవాహం కాలువలోకి రాగానే కేరింతలు కొట్టుతూ నాయకులు, ప్రజలు కుప్పం ప్రజల చిరకాల కల నెరవేర్చిన సీఎం చంద్రబాబు నాయుడు తమ కుప్పం నియోజకవర్గానికి కృష్ణ జలాభిషేకం చేశారని ప్రజలు హార్షం వ్యక్తం చేశారు. కృష్ణా జలాలకు ఘనం స్వాగతం పలకాలనే కుప్పం ప్రజల చిరకాల కల నెరవేరింది. ఆదివారం కుప్పం నేలను కృష్ణాజలాలు ముద్దాడాయి. ఇప్పటివరకు జీవనదులు లేని ప్రాంతంలో కృష్ణా నది నీటితో కుప్పం నేలను తడపడంతో ఈ ప్రాంత ప్రజలు ఆనందంతో ఉబ్బి తబ్బిపోతున్నారు. సాగునీరు, తాగునీరు సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం దొరకడంతో ఆనందానికి అవధులు లేవు. దాదాపు 550 కిలో మీటర్ల నుంచి వస్తున్న నీటిని చూసి రైతులు కళ్లలో నీళ్లు తిరిగాయి. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఏమిచ్చి రుణం తీర్చుకోగలం అంటూ తమ ఆనందాన్ని కేరింతలతో పంచుకున్నారు. ఇక నేడు కుప్పం నియోజక వర్గానికి హంద్రీ నీవా కాలువ ద్వారా నీరు రావడంతో శాంతిపురం మండలం లోని కూటమి నాయకులు కృష్ణానది జలాలు రాక కోసం భారీ ఏర్పాట్లు చేశారు. నాలుగు మండల నుంచి కూటమి నాయకులు, ప్రజలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ర్యాలీగా రావడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. పరవళ్లుతొక్కుతూ వస్తున్న కృష్ణా జలాలకు జల హారతి సమర్పించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్అమ్మవారికి సారెను సమర్పించారు. అనంతరం కాలువలో దూకి ప్రజల్తో పాటు నీటిలో కేరింతలు కొట్టారు. అనంతరం సీఎం చంద్రబాబు చిత్ర పటానికి జలాభిషేకం చేశారు. భారీగా తరలివచ్చిన ప్రజలకు అభివాదం చేస్తూ సీఎం చిత్ర పటంతో ఊరేగింపునిర్వహించారు. భారీగా నీటి ప్రవాహంఉన్న కూడా ప్రజలతో మమేకమై చంద్రబాబు మీద తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కనీసం కుప్పం ప్రజలకు ఇలా ఒకరోజు వస్తుందని ఎవరూ కల కూడా కనలేదని ఎవరు ఊహించని విధంగా కుప్పం గురించి చంద్రబాబు ఆలోచిస్తారని అప్పట్లో శ్రీశైలం నుంచికుప్పం కి హంద్రీ నీవా కాలువ ద్వారా నీరు తీసుకొస్తా అని ప్రకటిస్తే ఎవరు నమ్మలేదని, ఇక ప్రతి పక్షాలు ఇదంతా పొలిటికల్ గేమ్ అంటూ ఎద్దేవా చేశారని అలాంటి ఎన్ని విమర్శలు వచ్చినా చంద్రబాబు మాత్రం గట్టి సంకల్పంతో ముందుకు వెళ్లారని ఆ ప్రయత్నమే ఇప్పుడు మన ముందు పరుగులు కనిపిస్తున్నాయని శ్రీకాంత్ ఎమ్మెల్సీ అన్నారు.

# అంబటి రాంబాబుకు ఆస్కార్ ఇవ్వొచ్చు మంత్రి నిమ్మల సెటైర్లు



**గోదావరి జిల్లా :** అంబటి రాంబాబు చేసిన సవాలుపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. అంబటి రాంబాబు ఇలాంటి సవాలు విసరడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి నిమ్మల రామానాయుడు లబ్ధిదారులు అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ.. అబద్ధాలు అతికినట్లు చెప్పడంలో అంబటి రాంబాబుకు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. పోలవరం పూర్తి చేయకుండా ఆయన చేతులెత్తేశారని విమర్శించారు. ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబుకు పోలవరం గురించి అర్థం కాలేదని అన్నారు. టీడీపీ పార్టీ దిగువ శ్రేణి నేతలకు ఉన్న అవగాహన కూడా అంబటికి లేదని విమర్శించారు. గత ప్రభుత్వం పాపం వల్లే డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని ఆరోపించారు. తమ ఉనికిని కాపాడుకునేందుకే వైసీపీ నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారని విమర్శించారు. కాగా, పోలవరం ఈ దుస్థితికి పడిపోవడానికి కారణం చంద్రబాబే అని అంబటి రాంబాబు నిన్న విమర్శించారు. పోలవరం నిర్లక్ష్యానికి, జాప్యానికి కూడా చంద్రబాబే కారణమని ఆరోపించారు. పోలవరం పూర్తవుతుందా? లేదా అన్న భావన ఏపీ ప్రజలకు కలుగుతుందని తెలిపారు. ఈ పాపానికి చంద్రబా బు అసమర్థతే కారణమని మండిపడ్డారు. ఇది వాస్తవం కాదని ఎవరైనా అంటే వారితో చర్చకు సిద్ధమని ఆయన సవాలు విసిరారు. జగన్ ప్రభుత్వం వల్ల పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని చంద్రబాబు అంటున్నాడని మండిపడ్డారు. వాస్తవానికి నది డైవర్ట్ అయిన తర్వాత డయాఫ్రం వాల్ నిర్మాణం చేయాలని.. కానీ కాపర్ డ్యామ్‌లు పూర్తయి, స్పిల్‌వే పూర్తయిన తర్వాత వరద వస్తే.. ఆ వరద నీరు అంతా స్పిల్ వే ద్వారా డైవర్ట్ అయిన తర్వాత కాపర్ డ్యామ్ వేయాల్సి ఉంటుందని తెలిపారు. కానీ స్పిల్ వే, కాపర్ డ్యామ్ పూర్తి కాకుండా డయాఫ్రం వాల్ వేసి వెళ్లిపోయారని అన్నారు.

# ఫోనే కీలకం వారిలో మొదలైన అలజడి



**నెల్లూరు, ఆగస్టు 25:** జిల్లాకు చెందిన లేడీ డాన్ అరుణ నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్లు ద్వారా మరింత గట్టు రట్టయ్యే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఆమె ఫోన్లలో కొంత మంది ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధుల ఆడియో, వీడియో రికార్డులతోపాటు వందల కొద్ది ఫొటోలు ఉండి ఉంటాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లాలో విధులు నిర్వహించిన ఐపీఎస్ అధికారితో ఉన్న ఫొటోలు, వీడియోలు ఆ ఫోన్‌లోనే ఉన్నట్లు వారు సందేహం వ్యక్తం చేస్తున్నారు. కస్టడీకి తీసుకున్నప్పుడు ఆమెతోనే ఈ ఫోన్లను తెరిపించి.. వాటిలోని సమాచారాన్ని వెలికి తీయాలని పోలీసులు భావిస్తున్నారు. అందుకు కోర్టు అనుమతి తీసుకుని.. వాటిని ఆమె సమక్షంలోనే తెరిపించాలని పోలీసులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆమెతో సన్నిహిత సంబంధాలు కొనసాగించిన వారిలో అలజడి ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఎవరి గుట్టు ఎప్పుడు బయట పడుతుందనే టెన్షన్‌లో వారంతా ఉన్నట్లు ఒక చర్చ అయితే సాగుతోంది.అదీకాక.. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత స్థాయి వ్యక్తులతో ఫోన్లలో మాట్లాడినప్పుడు.. వారి వాయిస్ రికార్డు చేయడంతోపాటు వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీసుకోవడం ఆమెకు అలవాటని అరుణ సన్నిహితులు చెబుతున్నారు. అయితే గతంలో ఇలా తీసిన వీడియో, ఆడియోల ద్వారా పలువురిపై ఉన్నతాధికారులకు ఆమె ఫిర్యాదు చేసినట్లు మరో చర్చ సైతం ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. అంతేకాకుండా.. అరుణకు వెన్నుదన్నుగా నిలిచిందెవరు? ఆమె ఎవరెవర్ని బెదిరించింది? తదితర అంశాల గుట్టు తేల్చేందుకు పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారు. ఆ క్రమంలో గత రెండేళ్లకు సంబంధించిన ఆమె కాల్ డీటెయిల్స్ ను తెప్పించి విశ్లేషించారు. అందులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ క్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన ఒక ప్రముఖుడితో ఆమె తరచుగా సంభాషణలు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. అతడి కారణంగానే శ్రీకాంత్ జైలు నుంచి పేరోల్‌పై విడుదలైనట్లు పోలీసులు కనుగొన్నారు. మరోవైపు అరుణ అరెస్ట్ కావడంతో.. ఆమె చేసిన అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే ఆమె వల్ల బాధితులుగా మారిన వారంతా పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఆ క్రమంలో అరుణపై నెల్లూరు జిల్లాలోని కోవూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయిందిఅరుణ అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో.. కారు డిక్కీలో దాక్కుని పారిపోతున్న ఆమెను అద్దంకి వద్ద పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి 14 రోజులపాటు రిమాండ్ విధించిన విషయం విదితమే.

# నటి వేధింపుల ఆరోపణలు కాంగ్రెస్ ఎమ్మెల్యే 6 నెలలు సస్పెండ్



**కేరళ** :రాజకీయాల్లో పెను దుమారం రేపిన యువ ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కూటతిల్‌పై కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయంతీసుకుంది. లైంగిక వేధింపుల ఆరోపణలపై ఆయనను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి 6 నెలలపాటు సస్పెండ్ చేసింది. ఓ నటి చేసిన ఆరోపణలతో వివాదం చుట్టుముట్టగా, పార్టీ తొలుత తీసుకున్న చర్యగా రాహుల్‌ను యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి తప్పించారు. అప్పుడే రాజీనామా చేయాల్సిందిగా ఆదేశించకపోయినా, ఇప్పుడు ఈ సస్పెన్షన్‌తో రాహుల్ పార్టీ సమావేశాల్లో పాల్గొనలేరు.మరింత గందరగోళ ంరాహుల్ ఆదివారం తనని తాను సమర్థించుకోవడానికి, ఆరోపణలు చేసిన అవంతికతో వాట్సాప్ చాట్‌లు, ఫోన్ సంభాషణలను విడుదల చేశాడు. వాటిలో ఉన్న వాయిస్ రాహుల్‌దే అని చెబుతోంది. కానీ, రాహుల్ దాన్ని స్పష్టంగా ఖండించలేదు. ఫోరెన్సిక్ పరీక్ష ద్వారా తన పేరు క్లియర్ చేసుకోవడానికి కూడా ప్రయత్నించలేదు. రాష్ట్ర మహిళా కమిషన్, చైల్డ్ రైట్స్ కమిషన్ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నాయి. మరో ఆడియో క్లిప్ బయటకు రావడంతో విషయం మరింత గందరగోళంగా మారింది.ఎమ్మెల్యేగా మాత్రం.రాహుల్ సస్పెన్షన్ నర్ణయంతో రాహుల్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్‌లు, ఇతర అధికారిక సమావేశాలకు హాజరు కాలేడు. పార్టీ నాయకులు ఈ నిర్ణయంతో కొంత సమసిపోతుందని ఆశిస్తున్నారు. కానీ రాహుల్ ఎమ్మెల్యేగా కొనసాగుతారు. ఆరోపణలపై పార్టీ దర్యాప్తు ఉండదు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే షానిమోల్ ఉస్మాన్, ప్రస్తుత ఎమ్మెల్యే ఉమా థామస్ లాంటి మహిళా నాయకులు అతను రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీంతో రాహుల్‌పై ఒత్తిడి ఎక్కువైంది.రాజీనామా డిమాండ్..యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి తన తప్పును అంగీకరించిన రాహుల్, తన నైతికతను నిలబెట్టుకోవడం ద్వారా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఎల్‌డీఎఫ్ కన్వీనర్ టీపీ రామకృష్ణన్ కోరారు. నైతికతను నిలబెట్టుకోవడం ద్వారా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్ష నేత వీడీ సతీశన్, రమేష్ చెన్నితల సహా రాహుల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ఢిల్లీ సీఎం హత్యకు ప్లాన్ చివరి క్షణంలో అలా



**ఢిల్లీ:** గతవారం ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా పై ఓ దుండగుడు దాడికి పాల్పడటం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ కేసులో పోలీసులు ప్రధాన నిందితుడి నుంచి కీలక విషయాలు రాబట్టారు. వాస్తవానికి ఘటన జరిగిన రోజున నిందితుడు కత్తితో దాడి చేయాలని ప్రణాళిక రచించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సకారియా రాజేశ్‌భాయ్ ఖీమ్జీభాయ్ (41)ను అరెస్ట్ చేశారు. విచారణలో అతడు సంచలన విషయాలను బయటపెట్టాడు.నిందితుడు సకారియా పోలీసుల విచారణలో సీఎంపై దాడికి గల కారణాన్ని వెల్లడించాడు. తమ ప్రదేశంలో వీధి కుక్కల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు చాలా సార్లు ప్రయత్నించినప్పటికీ.. సరైన స్పందన లేకపోవడంతో అసహనం కలిగి దాడి చేయాలని నిశ్చయించుకున్నట్లు చెప్పాడు. ఘటన రోజు కత్తితో పొడిచి చంపాలని ప్లాన్ చేసుకుని బయల్దేరాడు. కానీ, నిందితుడు సీఎం అధికారిక నివాసానికి చేరుకోక ముందు సుప్రీంకోర్టు వద్దకు వెళ్లాడు. అక్కడ భారీ భద్రతా వ్యవస్థను గమనించి తన దాడి ప్రణాళికను విరమించుకున్నానని పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది.మరో వ్యక్తి అరెస్ట్‌సీఎంపై దాడి కేసుకు సంబంధించి గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన తహసీన్ సయ్యద్ అనే వ్యక్తిని రెండవ నిందితుడిగా పోలీసులు గుర్తించారు. అతడు ప్రధాన నిందితుడు సకారియాకు స్నేహితుడు. ఘటన జరిగిన రోజు తహసీన్ ప్రధాన నిందితుడితో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. అంతేకాదు.. ఆర్థికంగా సహాయం చేసినట్లు సమాచారం. తహసీన్ మొబైల్ ఫోన్ నంబర్ కాల్ వివరాలు, ఐపీడీఆ, యూపీఐ ద్వారా జరిగే లావాదేవీల ఆధారంగా పోలీసులు నిందితుడి పాత్రను కనుగొన్నారు.ఆగస్టు 20న సివిల్ లైన్స్‌లోని సీఎం కార్యాలయం వద్ద సీఎం రేఖా గుప్తా 'జన్ సున్వాయ్" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముసుగులో వచ్చిన ఓ దుండగుడు హఠాత్తుగా సీఎంపై దాడికి యత్నించాడు. ఫిర్యాదుదారుడిలా పత్రాలను చేతికందిస్తూ.. కేకలు వేస్తూ ముఖ్యమంత్రిని చెంపదెబ్బ కట్టాడు. రెప్పపాటులోనే ఆమెను వెనక్కు తోసి జుట్టు గట్టిగా పట్టుకుని లాగాడు. వెంటనే భద్రతా సిబ్బంది అతడ్ని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో సీఎం తల, చెయ్యి, భుజానికి స్వల్ప గాయాల య్యాయికాగా, దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు ఇటీవలే జడ్ కేటగిరీ భద్రత సిబ్బంది సహా) కల్పించింది కేంద్ర ప్రభుత్వం. అయితే, తాజాగా ఆ భద్రతను ఉపసంహరించింది. మునుపటి తరహాలో ఢిల్లీ పోలీసులే సీఎం భద్రతా వ్యవహారాలు పర్యవేక్షిస్తారని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

# ఈడీ దాడుల్లో పారిపోయేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే అరెస్టు



**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్ స్కూల్ రిక్రూట్‌మెంట్ స్కామ్ కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే జిబాన్ కృష్ణ సాహా ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారంనాడు అరెస్టు చేసింది. ఈడీ దాడుల సమయంలో ముర్షిదాబాద్‌లోని తన నివాసంలో జిబాన్ సాహా ఉన్నారు. ఈడీ ప్రశ్నిస్తుండగా ఆయన గోడ దూకి పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆయనను పట్టుకుంది. ఐదుగురు ఈడీ అధికారులు ఆయనపై వరుస ప్రశ్నలు గుప్పించారు. ఒకదానికొకటి పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పోలీసులు ఆయనను అరెస్టు చేశారు.డ్రైనేజీ నుంచి మొబైల్ స్వాధీనంఇంటరాగేషన్ నుంచి తప్పించుకునే సమయంలో జిబాన్ సహా తన మొబైల్‌ను మురుగు కాలువలోకి విసిరేయడంతో దానిని ఈడీ టీమ్ స్వాధీనం చేసుకుంది. ఎస్-ఎస్‌సీ రిక్రూట్‌మెంట్ స్కామ్‌కు సంబంధించి తాజాగా ఈడీ రాష్ట్రవ్యాప్తంగా గాలింపు చర్యలు చేపట్టింది. కోల్‌కతా సహా పలు జిల్లాలో ఉదయం నుంచి గాలింపు చర్యలు కొనసాగిస్తోంది. ముర్షిదాబాద్, బీర్భూమ్ జిల్లాలకు టీమ్‌లను పంపింది. జిబాన్ సన్నిహితుల ఇళ్లపై కూడా దాడులు జరిపింది. సాహా, ఆయన సన్నిహితుల వద్ద కీలకమైన సాక్ష్యాలు, లావాదేవీలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఉండొచ్చని ఈడీ అనుమానిస్తోంది. ఇంతకుముందు కూడా అరెస్టయిన సాహాటీచర్ రిక్రూట్‌మెంట్ అవినీతి కేసులు బుర్వాన్ ఎమ్మెల్యే సాహా గతంలో అరెస్టయ్యారు. 2023 ఏప్రిల్ 17న ఆయన అరెస్టు కాగా, 2024లో బెయిలుపై విడుదలయ్యారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆయన బెయిలుపై బయట ఉన్నారు. టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో సీబీఐ కూడా ఆయనను గతంలో అరెస్టు చేసింది. ఆ తర్వాత సుప్రీంకోర్టు నుంచి బెయిలు పొందారు. ఈసారి ఈడీ ఆయనను అరెస్టు చేసింది.

# ట్రంప్ టారిఫ్‌లపై పీఎంఓ కీలక సమావేశం



**న్యూఢిల్లీ:** రష్యా నుంచి చమురు కొనుగులో చేస్తోందనే కారణంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50 శాతం టారిఫ్‌లు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో టారిఫ్‌ల వల్ల భారత్ ఎగుమతులపై ఎలాంటి ప్రభావం పడనుందో చర్చిచేందుకు ప్రధానమంత్రి కార్యాలయం లో మంగళవారంనాడు అత్యున్నత స్థాయి సమావేశం జరుగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రధాన కార్యదర్శి ఈ సమావేశానికి నేతృత్వం వహించనున్నారు. భారత్‌పై ప్రస్తుతం 25 శాతం టారిఫ్‌లు అమలవుతుండగా, బుధవారం నుంచి అదనంగా విధించిన 25 శాతం సుంకాలు అమల్లోకి రానున్నాయి. ఈ క్రమంలో మంగళవారంనాడు జరుగనున్న అత్యున్నత స్థాయి సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది.ప్రధానమంత్రి నరేంద్ర మోది ఇప్పటికే భారత్ ఎగుమతులపై టారిఫ్‌ల ప్రభావం ఏ మేరకు ఉండనుందనే దానిపై ఎగుమతిదారులు, ఎగుమతుల ప్రోత్సహక మండళ్లతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ చర్చలు జరుపు తోంది.టారిఫ్‌ల ప్రభావం తీవ్రంగా ఉండే కొన్ని రంగాలకు ప్రోత్సహకాలు ఇచ్చేలా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలనే ఆలోచనలో కేంద్రం ఉంది. అయితే ఎమెర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ (ఈసీఎల్‌జీఎస్)ను అందుబాటులోకి తేవాలని ఎగుమతిదారులు ప్రభుత్వాన్ని కోరుతు న్నారు.కాగా, కొలేటరల్ సపోర్ట్‌తో కూడిన సెక్టార్-స్పెసిఫిక్ క్రెడిట్ లైన్స్ వల్ల మైక్రో సంస్థలకు ఉపయుక్తంగా ఉంటుందని ఒక అధికారి పేర్కొన్నారు. లిక్విడిటీ ఒత్తిళ్లను సరళతరం చేసేందుకు క్లస్టర్ బేస్డ్ వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ విషయాన్ని కూడా కేంద్రం పరిశీలిస్తోందని చెప్పారు. ఎగుమతి ఆధారిత యూనిట్లు, చిన్న, మధ్యతరహా సంస్థలు (ఎస్ఎంఈ) ప్రభుత్వ వ్యూహరచనలో ఇప్పటికీ కీలకంగానే ఉన్నాయి.

# సరిహద్దుల్లో పాక్ డ్రోన్లు బలగాలు అప్రమత్తం



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్ లోని పూంచ్ జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి పాక్ డ్రోన్లు కలకలం సృష్టించాయి. ఆదివారం రాత్రి సరిహద్దు ఆవల 6 డ్రోను ఎగురుతూ కనిపించడంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. రాత్రి 9.15 గంటలకు డ్రోన్ల కదలికలు మెంధార్ సెక్టార్‌లో కనిపించాయని, డ్రోన్లు వెంటనే అడ్డుకునేందుకు వీల్లేనంత ఎత్తులో ఎగురుతూ, కొద్ది నిమిషాలకే పాక్ భూభాగంలోకి వెళ్లిపోయాయని అధికారులు తెలిపారు.నిఘా కోసం ఈ డ్రోన్లను ప్రయోగించి ఉండవచ్చని అనుమానిస్తున్న భద్రతా దళాలు సోమవారం సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. డ్రోన్లతో ఆయుధాలు, మాదకద్రవ్యాలను జారవిడిచి ఉండచ్చనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నాయి.ఇటీవల కాలంలో పాకిస్థాన్ అక్రమ కార్యకలాపాలకు డ్రోన్ల వాడకం పెరిగింది. స్మగ్లింగ్ కార్యకలాపాలు కొనసాగిస్తూ, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, నార్కోటిక్స్‌ను భారత భూభాగంలోకి జారవిడుస్తోంది. సరిహద్దు చొరబాట్లు, ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్న భద్రతా బలగాలకు దాయాది దేశం చర్యలు కీలక సవాళ్లుగా మారుతున్నాయి. గత మూడు రోజుల్లో పాక్ డ్రోన్లు కనిపించడం ఇది రెండోసారి. దీనికి ముందు జమ్మూలోని గజాన్సూ ఏరియాలో ఒక డ్రోన్‌ను స్థానికులు గుర్తించారు. అయితే ఎలాంటి సామగ్రిని జారవిడచకుండా కాలంలో పాకిస్థాన్ అక్రమ కార్యకలాపాలకు డ్రోన్ల డ్రోన్ వెనక్కి వెళ్లిపోయిందని చెబుతున్నారు.ప్రోత్సాహకాలుడ్రోన్ల స్మగ్లింగ్ ముప్పును ఎదుర్కోవడంలో ప్రజలను భాగస్వాములను చేస్తూ జమ్మూకశ్మీర్ పోలీసులు రూ.3 లక్షల రివార్డును కూడా ప్రకటించారు. డ్రోన్లు కనిపించినట్టు విశ్వసనీయమైన సమాచారం ఇచ్చిన వారికి ఈ రివార్డు ఇస్తారు. గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారి ఈ ప్రోత్సహకాలను ప్రకటించారు.

# ఎన్నికల విశ్లేషకుడు సంజయ్ కుమార్‌కు సుప్రీంకోర్టులో ఊరట



**న్యూఢిల్లీ:** రాజకీయ విశ్లేషకుడు, సీఎస్డీఎస్ మాజీ డైరెక్టర్ సంజయ్ కుమార్‌పై నమోదు అయిన వివిధ ఎఫ్ఐఆర్‌లపై దర్యాప్తును నిలిపివేయాలని సుప్రీంకోర్టు స్టే జారీ చేసింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలోని కొన్ని నియోజకవర్గాలు ఓటింగ్‌లో అవకతవకలు జరిగినట్లు ఆయన కొన్ని రోజుల క్రితం వివాదాస్పద పోస్టు పెట్టారు. ఆగస్టు 17వ తేదీన పెట్టిన ఆ పోస్టుపై పలు పోలీసు స్టేషన్‌లో కేసు బుక్ చేశారు. ఓటర్ టర్నౌట్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయని, రామ్‌టెక్.. దేవ్‌లాలీ నియోజకవర్గాల్లో అనూహ్యంగా ఓటర్లు 36 నుంచి 38 శాతానికి పెరిగారని, ఇక నాసిక్ వెస్ట్‌లో 47 శాతానికి, హింగ్నాలో 43 శాతానికి ఓటర్లు పెరిగినట్లు సంజయ్ కుమార్ తన పోస్టులో ఆరోపించారు.ఆ పోస్టు ఆధారంగా ఓట్ల చోరీ జరిగినట్లు విపక్షాలు ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేశాయి. అయితే రెండు రోజుల తర్వాత సంజయ్ కుమార్ తన ఎక్స్‌లో ఉన్న ఆ వివాదాస్పద పోస్టులను తొలగించారు. 2024 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల డేటాను అంచనా వేయడంతో తమ బృందం తప్పు చేసినట్లు ఆయన అంగీకరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తప్పుడు సమాచారం ఇవ్వాలన్న ఉద్దేశం తనకు లేదని ఆయన ఆగస్టు 19వ తేదీన క్షమాపణలు చెబుతూ ఓ పోస్టు పెట్టారు.ఎన్నికల విశ్లేషకుడు సంజయ్ కుమార్‌పై నాసిక్, నాగపూర్‌లో ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేస్తోందని సుప్రీంకోర్టును సంజయ్ ఆశ్రయించారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం సంజయ్ పిటీషన్‌ను స్వీకరించింది. అన్ని ఎఫ్ఐఆర్‌ల దర్యాప్తును ఆపేయాలని ధర్మాసనం స్టే ఆర్డర్ ఇచ్చింది. ఈ కేసులోనే మహారాష్ట్ర సర్కారుకు నోటీసు ఇచ్చింది. సాధారణంగా ఇలాంటి పిటీషన్లను ప్రోత్సహించమని సీజేఐ గవాయ్ అన్నారు.

# 'ప్రజాస్వామ్యాన్ని బీజేపీ అపహాస్యం చేసింది' ఎస్-ఎస్సీ అభ్యర్థులపై లాఠీ-ఛార్జ్‌ను ఖండించిన కేజ్రీవాల్



**న్యూఢిల్లీ:** ప్రజాస్వామ్యాన్ని బీజేపీ అపహాస్యం చేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిరసన చేస్తున్న స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్సీ) అభ్యర్థులపై లాఠీఛార్జ్ చేయడాన్ని సోమవారం ఆయన ఖండించారు. ఢిల్లీ సీఎం రేఖ గుప్తా నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఎస్-ఎస్సీ పరీక్షలో అక్రమాలకు వ్యతిరేకంగా విద్యార్థుల నిరసనలు అణగదొక్కేందుకు వారి గొంతులు నొక్కేందుకు బీజేపీ ప్రభుత్వం బలప్రయోగం చేస్తున్నదని ఆరోపించారు. నెలల తరబడి న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థులపై శనివారం రాత్రి వేళ చీకటిలో లాఠీఛార్జ్ చేశారని దుయ్యబట్టారు.కాగా, ప్రజాస్వామ్యాన్ని మాత్రమే కాకుండా మొత్తం వ్యవస్థను బీజేపీ అపహాస్యం చేసిందని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. 'బీజేపీ నియంతృత్వం, దుండగులు పాలన చూడండి. దేశంలో బహిరంగ దుండగులు రాజ్యమేలుతున్నారు. బీజేపీని ప్రశ్నించే వారిపై లాఠీఛార్జ్ ద్వారా నోరు మూయి స్తున్నారు. ఎవరినైనా అరెస్టు చేసి జైలులో పెట్టవచ్చు. ఏ చట్టాన్నైనా వారు కోరుకున ్నప్పుడల్లా మార్చవచ్చు. బీజేపీకి ఓటు వారి ఓటు తొలగించవచ్చు' అని ఎక్స్ పోస్ట్‌లో విమర్శించారు.

# రాష్ట్రపతి నిజంగా ప్రధానితో రాజీనామా చేయించగలరా: అసదుద్దీన్ ఒవైసీ



**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి నిజంగా ప్రధానమంత్రితో రాజీనామా చేయించగలరా? అని ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. ప్రధాని, ముఖ్యమంత్రి, మంత్రుల తొలగింపు బిల్లులను ఆయన తప్పుపట్టారు. మంత్రి మండలి సలహాల ద్వారా మాత్రమే రాష్ట్రపతి మార్గనిర్దేశం చేస్తారని రాజ్యాంగం చెబుతున్నదని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రధానిని తొలగించడానికి ప్రతిపాదిత చట్టం రాష్ట్రపతికి ఆ అధికారం ఇస్తుందా? అని పీటీఐతో అన్నారు. 'ఏ రాష్ట్రపతి అయినా ప్రధానమంత్రిని రాజీనామా చేయిస్తారా?' అని నిలదీశారు.కాగా, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలపై కూడా అసదుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. నలుగురు లేదా ఐదుగురు రాష్ట్ర మంత్రులను అరెస్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకుంటే, ఆ రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా పడిపోతుందని అన్నారు. 'రాష్ట్రాలకు స్వాతంత్ర్యం ఎక్కడ ఉంటుంది? వారిని నియంత్రించేది మీరే అవుతారు. నలుగురు లేదా ఐదుగురు మంత్రులను అరెస్టు చేస్తే ప్రభుత్వం పడిపోతుంది' అని కేంద్రంపై మండిపడ్డారు.మరోవైపు రాజ్యాంగంలో పేర్కొన్న అధికారాల విభజన సూత్రాన్ని ఈ బిల్లులు ఉల్లంఘిస్తాయని, ప్రభుత్వాన్ని ఎన్నుకునే ప్రజల హక్కును దెబ్బతీస్తాయని ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. 'ఈ ప్రభుత్వం పోలీసు రాజ్యాన్ని సృష్టించాలని నిశ్చయించుకున్నది. ఎన్నికైన ప్రభుత్వానికి చరమగీతం పాడుతుంది' అని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఆయన దుయ్యబట్టారు. ఆ పార్టీ నిజంగా నైతికత గురించి మాట్లాడుతుంటే అరెస్టైన నేత కేంద్ర ప్రభుత్వ పక్షంలో చేరకూడదన్న చట్టం కూడా చేయాలని డిమాండ్ చేశారు.

# పాకిస్థాన్‌కు వరద వార్నింగ్ ఇచ్చిన ఇండియా



**న్యూఢిల్లీ:** తావీ నదిలో వరదలు వచ్చే ప్రమాదం ఉన్నట్లు పాకిస్థాన్‌కు ఇండియా వార్నింగ్ ఇచ్చింది. ప్రస్తుతం పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇండో, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం నిలిపివేతలో ఉన్న విషయం తెలిసిందే. తావీ నది పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చే అవకాశం ఉన్నట్లు పాకిస్థాన్‌కు సమాచారం చేరవేసినట్లు ఓ కథనం ద్వారా తెలిసింది. అయితే ఈ పరిణామానికి చెందిన అధికారిక సమాచారం లేదు. సాధారణంగా వరదలకు చెందిన వార్నింగ్.. సింధూ జలాల కమీషనర్ చూసుకుంటారు. మే నెలలో రెండు దేశాల మధ్య ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల తర్వాత తొలిసారి ఇండియా, పాక్ కాంటాక్ట్ అయినట్లు తెలుస్తోంది. ఇస్లామాబాద్‌లో ఉన్న భారతీయ హై కమీషన్‌కు అలర్ట్ అంశాన్ని చేరవేశారు. భారత్ ఇచ్చిన సమాచారం ఆధారంగా పాకిస్థాన్ అధికారులు స్థానికులకు వరద వార్నింగ్ ఇచ్చారు.

# హెడ్ కోచ్‌గా 'దాదా'కు అవకాశం



భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ దక్షిణాఫ్రికాకు చెందిన ఎస్ఏ20 జట్టు ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ప్రధాన కోచ్‌గా నియమితులయ్యారు. 2026 సీజన్‌కు ముందు ఆయనను హెడ్ కోచ్‌గా నియమించింది యాజమాన్యం. ఇన్నాళ్లు ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ప్రధాన కోచ్‌గా ఇంగ్లాండ్ మాజీ బ్యాటర్ జొనాథన్ ట్రాట్ ఉన్నారు. అయితే ఆయన శనివారం హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతో బీసీసీఐ మాజీ చీఫ్ గంగూలీని ఆ జట్టు హెడ్ కోచ్‌గా నియమిస్తూ సెంచూరియన్ బేస్డ్ ఫ్రాంచైజ్ నిర్ణయం తీసుకుంది. "ప్రిటోరియా క్యాపిటల్స్ శిబిరానికి రాజకీర్తిని తీసుకురావడానికి ప్రిన్స్ సిద్ధంగా ఉన్నారు. సౌరవ్ గంగూలీని మా కొత్త ప్రధాన కోచ్‌గా ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము" అని సెంచూరియన్ బేస్డ్ ఫ్రాంచైజ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు పెట్టింది. ఓ క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరించడం గంగూలీకి ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 2018 నుంచి 2019 మధ్య గంగూలీ ఐపీఎల్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్‌కు డైరెక్టర్‌గా ఉన్నారు. బీసీసీఐ అధ్యక్షుడైన తరువాత, ఆ డైరెక్టర్ పదవి నుంచి వైదొలిగారు. వాస్తవానికి ఢిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని అయిన జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్ యాజమాన్యంలోనే ప్రిటోరియా క్యాపిటల్స్ కూడా ఉంది. గతేడాది గంగూలీ జేఎస్‌డబ్ల్యూ క్రికెట్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఎస్ఏ20- 2025 సీజన్‌కు ముందు ట్రాట్‌ను ప్రిటోరియా క్యాపిటల్స్ ప్రధాన కోచ్‌గా నియమించారు. అయితే ఆ సీజన్‌లో ఆడిన 10 గ్రూప్ మ్యాచుల్లో 8 మ్యాచులు ఓడిపోయి, నాకౌట్‌ను చేరుకోలేకపోయింది. ఆరు జట్ల టీ20 లీగ్ పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలోనే ఆయన హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకున్నారు. 'జొనాథన్ ట్రాట్ మీ నాయకత్వం, జట్టు పట్ల అచంచలమైన మీ అంకితభావానికి ఎప్పటికీ కృతజ్ఞులం. మీ తదుపరి సాహసానికి బెస్ట్ విషెస్ చెబుతున్నాం' అని ప్రిటోరియా క్యాపిటల్స్ తన సోషల్ మీడియాలో రాసింది. దీంతో ఆయన స్థానంలో బంగాల్ టైగర్ సౌరవ్ గంగూలీని తీసుకున్నారు. మరి ఆ జట్టును సౌరవ్ విజయపథంలోకి తీసుకురాగలరా అనేది చూడాలి. టీమ్‌ఇండియా ఆటగాడిగా, కెప్టెన్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో చెరగని ముద్ర సౌరభ్ గంగూలీ సొంతం. తన 16 ఏళ్ల కెరీర్‌లో వేసిన గంగూలీ జట్టుకు ఎన్నో విజయాలు అందించారు. కష్ట కాలంలో ఉన్న సమయంలో కెప్టెన్సీ చేపట్టి జట్టు గతినే మార్చేశారు. కెప్టెన్‌గా జట్టును అద్భుతంగా నడిపించడంతోపాటు అనేక విజయాలు అందించారు. బీసీసీఐ అధ్యక్షుడిగా కూడా భారత జట్టుకు సేవలందించారు. ఇప్పుడు మొదటిసారిగా ఓ జట్టుకు హెడ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో, తన కెరీర్‌లో ఎన్నోసార్లు హాఫ్ సెంచరీలు (80లు, 70లు) చేశాక, వాటిని సెంచరీలుగా మార్చలేకపోయిన అనుభవాన్ని పంచుకున్నారు. కొన్ని సందర్భాల్లో 80-90ల్లో విఫలమైన ఇన్నింగ్స్ ఉన్నాయని, వాటిని సరైన సెంచరీలుగా మలిస్తే 50 సెంచరీల మైలురాయిని దాటేవాడినని అన్నారు. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో 38 అద్భుతమైన సెంచరీలు సాధించిన ప్పటికీ, ఏదో తెలియని లోటు ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికీ తనకు తన పాత ఇన్నింగ్స్ చూడడమంటే చాలా ఇష్టమని చెప్పారు.

# ఎన్నో విషయాల్లో కోహ్లీ కంటే ముందున్న పుజారా



చతేశ్వర్ పుజారా ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో అత్యధిక బంతులు ఎదుర్కొన్న భారతీయ బ్యాటర్. పూజారా 16 మార్చి 2017న రాంచీలో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో 525 బంతులు ఎదుర్కొన్నాడు. అందులో భాగంగా ఏకంగా 672 నిమిషాల పాటు బ్యాటింగ్ ఉన్నాడు. ఈ జాబితాలో అతని తరువాత రాహుల్ ద్రావిడ్ (495 బంతులు) ఉన్నాడు. చతేశ్వర్ పుజారా ఫస్ట్ క్లాస్ క్రికెట్లో అత్యధిక డబుల్ సెంచరీలు సాధించిన భారత బ్యాటర్. అతను తన కెరీర్లో మొత్తం 18 డబుల్ సెంచరీలు చేశాడు. ఓవరాల్ జాబితాలో పుజారా నాల్గవ స్థానంలో ఉన్నాడు. మొదటి స్థానంలో డాన్ బ్రాడ్‌మన్ ఉండగా.. ఆయన పేరిట 37 డబుల్ సెంచరీలు ఉన్నాయి. టెస్ట్ మ్యాచ్ విజయాలలో అత్యధికంగా 50ం స్కోర్లు చేసిన 3వ భారత క్రికెటర్ చతేశ్వర్ పుజారా. ఈ విషయంలో విరాట్ కోహ్లీ కంటే పుజారానే ముందున్నాడు. అతను మొత్తం 36 సార్లు భారత విజయాలలో 50 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. విరాట్ భారత్ నెగ్గిన టెస్టుల్లో 30 సార్లు 50 ప్లస్ స్కోర్లు చేశాడు. ఈ జాబితాలో తొలి స్థానంలో సచిన్ టెండూల్కర్ (44), రాహుల్ ద్రవిడ్ (38) రెండవ స్థానంలో ఉన్నాడు. చతేశ్వర్ పుజారా గత 40 సంవత్సరాలలో ఒక టెస్ట్ మ్యాచులో మొత్తం 5 రోజులు బ్యాటింగ్ చేసిన ఏకైక భారత క్రికెటర్. 2017లో అతను శ్రీలంక జట్టుతో మ్యాచ్ లో అన్ని రోజులు బ్యాటింగ్ చేశాడు. క్రికెట్ చరిత్రలో అలా చేసిన రెండవ భారతీయుడు. ఇప్పటివరకు కేవలం 13 మంది బ్యాటర్లు మాత్రమే ఈ ఘనత సాధించారు. దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాలలో అత్యధిక టెస్ట్ విజయాలు సాధించిన భారత క్రికెట్ జట్టులో సభ్యుడు చతేశ్వర్ పుజారా. అతను 11 సార్లు సెన దేశాలలో విజయం సాధించిన జట్టులో భాగస్వామిగా ఉన్నాడు. ఈ జాబితాలో పుజారా తర్వాత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, అజింక్యా రహానే, రిషబ్ పంత్, కెఎల్ రాహుల్ ఉన్నారు. వీరందరూ 10-10 సార్లు సెన దేశాలలో గెలిచిన భారత జట్టులో సభ్యులుగా ఉన్నారు. చతేశ్వర్ పుజారా ఆగస్టు 24, 2025 న క్రికెట్ అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించారు. కెరీర్లో మొత్తం 103 టెస్ట్ మ్యాచ్‌లాడిన పుజారా 43.60 సగటుతో 7195 పరుగులు సాధించాడు. చేశాడు.

## ఆసియా కప్ 2025లో పటిష్టంగా భారత్ బ్యాటింగ్



టీమ్ ఇండియా టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే చాలా బలంగా ఉంది. భారత్ 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను కూడా గెలుచుకుంది. కానీ అప్పుడు భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించారు. ఆ తర్వాత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వచ్చాడు. యువ భారత జట్టు సిద్ధమైంది. అప్పటి నుంచి భారత్ టీ20లలో మెరుగ్గా రాణిస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. భారత జట్టులో ఒకరితో ఒకరు పోటీ పడే ఆటగాళ్లు ఉన్నారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ జట్టు ఇప్పటికే చాలా బలంగా ఉంది, కానీ ఇప్పుడు శుభ్‌మన్ గిల్ జట్టులోకి రావడంతో ఆసియా కప్‌లో పెద్ద రచ్చ జరగవచ్చు. గిల్ భారత బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేశాడు. భారత ప్లేయింగ్ ఎలెవన్ ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్ కూడా రావచ్చు. ఆ తర్వాత మూడో నంబర్‌లో తిలక్ వర్మ జట్టుకు మంచి స్కోర్ అందించవచ్చు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా పరుగులు వేగవంతం చేసే బ్యాట్స్‌మెన్‌గా ఉంటారు. ఆ తర్వాత రింకు సింగ్, జితేశ్ శర్మ,అక్షర్ పటేల్ పవర్ హిట్టర్‌లుగా కనిపించవచ్చు. ఈ బ్యాటింగ్ లైనప్‌తో భారత్ 8వ నంబర్ వరకు దూకుడుగా బ్యాటింగ్ చేయగలదు. ఆసియా కప్‌లో 20 ఓవర్ల ఆటలో భారత్ మొదటి నుంచీ దూకుడుగా బ్యాటింగ్ చేయవచ్చు. శుభ్‌మన్ గిల్ రాకతో భారత టీ20 జట్టు మరింత దూకుడుగా మారింది. గిల్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 750కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, గతంలో ఐపీఎల్ 2025లో గిల్ 15 ఇన్నింగ్స్‌లలో 650 పరుగులు చేశాడు. గిల్ బ్యాటింగ్ గణాంకాలు అతనిలో పరుగుల ఆకలిని చూపిస్తున్నాయి. గిల్ ఆసియా కప్‌లో కూడా రాణిస్తే, అప్పుడు ఈ ఆటగాడిని జట్టులో చేర్చుకోవడం భారత్‌కు చాలా లాభదాయకంగా ఉంటుంది.

# డ్రీమ్ 11తో బీసీసీఐ ఒప్పందం రద్దు



## చేజారిన రూ.358 కోట్ల విలువైన ఒప్పందం




భారత క్రికెట్ జట్టుకు ప్రధాన స్పాన్సర్‌గా ఉన్న ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్ 11తో బీసీసీఐ సంబంధాలు తెంచుకుంది. తాజాగా పార్లమెంట్‌లో ఆమోదం పొందిన "ప్రొమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్ %-% 2025" నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు బీసీసీఐ సెక్రటరీ దేవాజిత్ సైకియా అధికారికంగా ప్రకటించారు. "భవిష్యత్తులోనూ ఇలాంటి సంస్థలతో ఒప్పందాలు చేయమని బీసీసీఐ ఖరారు చేసింది" అని ఆయన స్పష్టం చేశారు. బైజూస్ స్థానంలో 2023లో డ్రీమ్ 11 టీమ్ ఇండియాకు ప్రధాన స్పాన్సర్‌గా ముందుకొచ్చింది. రూ.358 కోట్ల విలువైన మూడేళ్ల ఒప్పందం బీసీసీఐతో కుదుర్చుకుంది. అయితే కొత్త చట్టం నేపథ్యంలో మధ్యలోనే డ్రీమ్ 11 వెనక్కి తగ్గింది. ఒప్పంద నిబంధనల ప్రకారం చట్టపరమైన కారణాలతో రద్దు చేసుకుంటే జరిమానా విధించరాదన్న షరతు ఉండటంతో బీసీసీఐ ఎలాంటి పెనాల్టీ విధించలేదు. రాబోయే సెప్టెంబర్ 9న యూఏఈలో ప్రారంభమయ్యే ఆసియా కప్ ముందు టీమ్ ఇండియాకు కొత్త ప్రధాన స్పాన్సర్ అవసరమైంది. ఇందుకోసం త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నట్టు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా డ్రీమ్ 11 ప్రస్తుతం పలు ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కూడా స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. అయితే కొత్త చట్టం కారణంగా ఆ ఒప్పందాలు కూడా రద్దు కానున్నాయనే చర్చ జరుగుతోంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత శుక్రవారం ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపారు. లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదం పొందిన ఈ బిల్లు ద్వారా ఆన్‌లైన్ మనీ గేమ్స్ పూర్తిగా నిషేధం కానున్నాయి. నైపుణ్యం , అదృష్టం లేదా రెండింటిపైన ఆధారపడి ఉన్నా డబ్బుతో జరిగే గేమ్స్ నిషేధం కిందకే వస్తాయి. ఈ చట్టంతోపాటు ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, ఆర్థిక లావాదేవీలకు కూడా నిషేధం విధించబడింది. ప్రభుత్వం లక్ష్యం ఈ-స్పోర్ట్స్‌ను ప్రోత్సహించడం. ఇంతకుముందు చట్టబద్ధ గుర్తింపు లేని ఈ రంగానికి ఇప్పుడు అధికారిక మద్దతు లభించనుంది. యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి ఈ-స్పోర్ట్స్ పోటీలకు సహకారం అందించనుంది. అదనంగా, ఆన్‌లైన్ సోషల్ గేమ్స్‌ను ప్రోత్సహించనుంది. ఆన్‌లైన్ మనీ గేమింగ్ కారణంగా వ్యసనాలు, ఆర్థిక నష్టాలు, ఆత్మహత్యలు వంటి తీవ్రమైన పరిణామాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ బిల్లుతో ఆ సమస్యలు నివారించవచ్చని నమ్ముతోంది. మొత్తం మీద ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుతో డ్రీమ్ 11%-%బీసీసీఐ ఒప్పందం రద్దు కాగా భవిష్యత్తులో భారత క్రికెట్ జట్టుకు కొత్త ప్రధాన స్పాన్సర్‌గా ఎవరు ముందుకు వస్తారన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, టీమ్‌ఇండియాకు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించబోమని డ్రీమ్ ఎలవన్ బీసీసీఐకు సమాచారం పంపినట్లు తెలిసింది. ఆన్‌లైన్ గేమ్స్‌ను నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ చట్టం-2025ను తీసుకురావడంతో డ్రీమ్ ఎలవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే డ్రీమ్ ఎలవన్ భారత్‌లో తన కార్యకలాపాలను నిలిపివేసింది. 2023-26 మధ్య టీమిండియా ఆడే మ్యాచ్‌లకు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించేందుకు డ్రీమ్ ఎలవన్ బీసీసీఐతో 358 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది.

# జకోవిచ్, సబలెంకా శుభారంభం

**పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ లో జకోవిచ్ విన్**

**సబలెంకా చేతిలో రెబెకా మసారోవాను చిత్తు**

**రెండో రౌండ్‌కు దూసుకెళ్లిన అరెనా సబలెంకా**

**తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టిన మెద్వెదేవ్**

**బెంజమిన్ బోంజి చేతిలో ఘోర పరాజయం**



ప్రతిష్టాత్మక గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో స్టార్ ప్లేయర్స్ నొవాక్ జకోవిచ్, అరెనా సబలెంకా, ఎమ్మా రాడుకా శుభారంభం చేశారు. 13వ సీడ్ డేనియల్ మెద్వెదేవ్‌కు మాత్రం బిగ్ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఈ రష్యా ఆటగాడు ఇంటిదారి పట్టాడు. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ఏడో సీడ్ నొవాక్ జకోవిచ్ 6-1, 7-6(7/3), 6-2 తేడాతో విజయం సాధించారు. రెండో సెట్‌లో జకోవిచ్ కాస్త తడబడినప్పటికీ.. తన అనుభవాన్ని ఉపయోగించి గట్టెక్కాడు. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో జకోవిచ్.. అమెరికా ప్లేయర్ జాకరీ స్వజ్దాతో తలపడనున్నాడు. మాజీ ఛాంపియన్ రష్యా టెన్నిస్ స్టార్ డానిల్ మెద్వెదెవ్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. ఫ్రెంచ్ ఆటగాడు బెంజమిన్ బోంజి చేతిలో 6-4, 7-5, 6-7(5), 0-6, 6-4 తేడాతో ఓటమి పాలయ్యాడు. ఇతర పురుషుల సింగిల్స్ విభాగంలో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) గెలుపు బోణీ కొట్టాడు. ఇతర పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) శుభారంభం చేశాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో షెల్టన్ 6-3, 6-2, 6-4 తేడాతో ఇగ్నాసియో బుసె(పెరూ)ను ఓడించాడు. 16వ సీడ్ జాకుబ్ మెన్‌సిక్(చెక్ రిపబ్లిక్)7-6/(7/5), 6-3, 6-4తో నికోలస్ జారీ(చిలీ)పై, 18వ సీడ్ డేవిడోవిచ్ ఫొకినా(స్పెయిన్) 6-1, 6-1, 6-2తో అలెగ్జాండర్ షెవ్‌చెంకో(కజకిస్థాన్)పై నెగ్గి రెండో రౌండ్‌లోకి అడుగు పెట్టారు. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్, డిఫెండింగ్ ఛాంపియన్ అరెనా సబలెంకా రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. ఆదివారం జరిగిన తొలి రౌండ్‌లో సబలెంకా 7-5, 6-1 తేడాతో స్విస్ టెన్నిస్ స్టార్ రెబెకా మసారోవాను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో సబలెంకా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో రష్యాకు చెందిన పోలినాకు డెర్మెటోవాపై విజయం సాధించారు. 2021 యూఎస్ ఓపెన్ విజేత ఎమ్మా రాడుకా 6-1, 6-2తో ఇనా షిబహారా(జపాన్)పై గెలుపొందింది. 62 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రాడుకా రెండు ఏస్‌లు సంధించింది. మరోవైపు షిబహారా ఐదు డబుల్ ఫాల్ట్‌లతో పాటు 36 అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకుంది. యూఎస్ ఓపెన్: డే 1 ఫలితాలు:బెంజమిన్ బోంజి - డానిల్ మెద్వెదెవ్‌పై 6-3, 7-5, 6-7(5), 0-6, 6-4 తేడాతో విజయం. జెస్సికా పెగూలా - మయార్ షెరీఫ్‌పై 6-0, 6-4 తేడాతో విజయం. నొవాక్ జొకోవిచ్ - లీనర్ టియెన్‌పై 6-1, 7-6(3), 6-2 తేడాతో విజయం.

# షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంటున్న టాక్సిక్




కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి టాక్సిక్. కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు అదిరిపోయే వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రస్తుతం 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జేజే పెర్రీ పర్యవేక్షణలో ఈ షెడ్యూల్ నడుస్తోంది. ఈ షెడ్యూల్‌లో పాల్గొంటు-న్న స్టంట్‌మ్యాన్లు అంతా భారత్‌కు చెందిన వారే కావడం విశేషం. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్‌తో భారత బృందం పని చేసే అవకాశం రావడం నిజంగా అరుదైన అవకాశమనే చెప్పాలి.టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. టాక్సిక్‌లో రుక్మిణి వసంత్‌ను కీలక పాత్ర కోసం తీసుకున్నారని ఇప్పటికే ఆమెకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ కూడా పూర్తయ్యాయని వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.






# తల్లిదండ్రులు కాబోతున్న రాఘవ్,పరిణితీ చోప్రా

ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా, బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా దంపతులు తమ అభిమానులకు శుభవార్త చెప్పారు. త్వరలోనే తమ ఇంట్లోకి పండంటి బిడ్డ రాబోతోందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇరువురూ చేతులు పట్టుకొని నడుస్తున్న వీడియోను షేర్ చేస్తూ.. 'మా చిన్ని ప్రపంచం.. త్వరలో మా జీవితాల్లోకి రాబోతోంది' అంటూ రాసుకొచ్చారు. దీంతో అభిమానులు, బాలీవుడ్ తారలు వీరికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవల వీరు పాల్గొన్న కపిల్ షోలో మాట్లాడుతూ.. త్వరలోనే గుడ్ న్యూస్ చెబుతామని క్లూ ఇచ్చారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా - పరిణీతి 2023 సెప్టెంబర్‌లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పుర్‌లోని లీలా ప్యాలెస్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రియాంక చోప్రా బంధువుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నటి పరిణీతి చోప్రా. 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్లా'లో కీలక పాత్ర పోషించారు. 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా ప్రేక్షకులను అలరించారు. చివరిగా 'అమర్ సింగ్ చంకీల'తో హిట్‌ను సొంతం చేసుకున్నారు.

# మురగదాస్ మధరాసి..
# శివకార్తికేయన్ వైల్డ్ డోస్!

కొన్ని సినిమాలు స్టార్ హీరోల కెరీర్‌ను మరో లెవెల్‌కు తీసుకెళ్తాయి. తమిళంలో వరుస విజయాలతో దూసుకెళ్తున్న శివకార్తికేయన్‌కి మధరాసి అలాంటి అవకాశమేనని అభిమానులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఈసారి ఆయన్ను డైరెక్ట్ చేస్తున్నది గజిని, తుపాకీ, కత్తి లాంటి బ్లాక్‌బస్టర్లను ఇచ్చిన ఏఆర్ మురగదాస్ కావడంతో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్‌తోనే సినిమాపై బజ్ పెరిగిపోయింది. మాస్, క్లాస్ మిక్స్‌తో మురగదాస్ ఈసారి కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్నారని అప్పుడే క్లారిటీ వచ్చింది. ఇప్పుడు రిలీజ్ చేసిన ట్రైలర్ మాత్రం ఎక్స్‌పెక్టేషన్స్‌ని ఇంకో రేంజ్‌కి తీసుకెళ్లింది. ట్రైలర్ స్టార్ట్ లో హీరో జీవితం ఒక యాక్సిడెంట్ తరువాత పూర్తిగా మారిపోతుంది. ఆ సంఘటనతో అతని బ్రెయిన్ ఒక్క విషయంపైనే ఫిక్స్ అయి దానిని సాధించేందుకు ఏదైనా చేయగలననే మైండ్‌సెట్‌లోకి వెళ్తుంది. ఈ పాయింట్ చుట్టూ కథ తిరుగుతూ, యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పటిష్టంగా కొనసాగనుందని ట్రైలర్ సూచించింది. అలాగే గన్ మాఫియాను ఎదుర్కొనే సైనికుడిగా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమెతో శివకార్తికేయన్ కెమిస్ట్రీ బాగుంది. రొమాంటిక్ ట్రాక్ కూడా ఆకట్టుకునేలా మెలోడీ సాంగ్స్‌తో కలిపి చూపించారు. అనిరుధ్ సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్




ట్రైలర్‌కి బూస్ట్ ఇచ్చింది. యాక్షన్ బ్లాస్టింగ్ విజువల్స్‌తో పాటు శివకార్తికేయన్ ఎనర్జీ స్క్రీన్‌పై హైలైట్‌గా నిలిచింది. ట్రైలర్‌లో మురగదాస్ స్టైల్ డైరెక్షన్ స్పష్టంగా కనిపించింది. స్లీక్ ఫ్రేమ్స్, ఫాస్ట్ పేస్ నేరేషన్, యాక్షన్ హై వోల్టేజ్ పిక్చరైజేషన్‌తో ఆయన మళ్లీ తన ముద్ర వేసేలా ఉన్నాడు. ఇదే ఆయన కెరీర్‌లో పెద్ద కంబ్యాక్ మూవీ అవుతుందని ఇప్పటికే టాక్ వినిపిస్తోంది. భారీ బడ్జెట్‌తో శ్రీలక్ష్మి మూవీస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. మాస్, క్లాస్ ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యేలా ట్రైలర్ డిజైన్ చేయబడింది. మొత్తానికి మధరాసి ట్రైలర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, ఈ సినిమా డెఫినిట్ బ్లాక్‌బస్టర్ అవుతుందనే నమ్మకాన్ని పెంచింది.

# కెజిఎఫ్ నటుడు దినేశ్ మృతి




సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. యష్ హీరోగా వచ్చిన కేజీఎఫ్ లో బాంబే డాన్ శెట్టి పాత్రలో నటించిన దినేష్ మంగళూరు కన్నుమూశారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న ఆయన.. సోమవారం ఉదయం ప్రాణాలు విడిచారు. ఈ విషయాన్ని దినేష్ కుటు-ంబం తెలిపింది. ప్రస్తుతం ఆయన వయసు 63 ఏళ్లు. అంతకు ముందు ఎన్నో సినిమాల్లో నటించిన ఆయనకు కేజీఎఫ్ మూవీతో మంచి గుర్తింపు లభించింది. ఆయన మృతిపట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. మంగళవారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. దినేష్ కేవలం నటు-డిగానే కాకుండా ఆర్ట్ డైరెక్టర్ గా ఎంతో ఫేమస్. దాదాపు 200లకు పైగా సినిమాలకు ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేసి శాండల్ వుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. వీర మదకరి, చంద్రముఖి ప్రాణసకి, రాక్షస వంటి సినిమాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. దినేష్ ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తుండగానే మరణించారు.

# పరదాలో తప్పులు వెదకడం సరికాదు

## నటి అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ నటించిన నాయికా ప్రాధాన్య చిత్రం 'పరదా' దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 22న విడుదలైన సంగతి తెలిసిందే. సోమవారం నిర్వహించిన థాంక్స్‌మీట్‌లో అనుపమ, ప్రవీణ్, నటుడు రాగ్ మయూర్ తదితరులు పాల్గొన్నారు. అనుపమ మాట్లాడుతూ.. నేను నటించిన వాటిలో 'పరదా' నాకు చాలా ఇష్టం. కొందరు ప్రేక్షకులు వినోదాత్మక చిత్రాలు చూడాలనుకుంటారు. మరికొందరు కథాబలం ఉన్న ఇలాంటి సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎవరి అభిప్రాయం వారిది. 'పరదా'ని ఓ ప్రయోగాత్మక చిత్రంగా పేర్కొంటూనే కొందరు అందులో తప్పులు వెతుకుతున్నారు. సినిమానే కాదు వ్యక్తిగత జీవితంలోనూ మనం ఏదైనా కొత్తగా ప్రయత్నిస్తే.. మిశ్రమ స్పందనే వస్తుంది. కమర్షియల్ చిత్రంలో వేయి తప్పులు ఉన్నా పట్టించుకోరు. కానీ, నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. మేం పడిన కష్టాన్ని గుర్తిస్తే చాలని కోరుకుంటున్నా. మీరు ప్రోత్సహిస్తే ఇలాంటి కొత్త కంటెంట్ చిత్రాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న ఆశతో లేడీ ఓరియెం-టెడ్ మూవీ తెరకెక్కించానంటూ దర్శకుడు ప్రవీణ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి సినిమాలో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. 'పరదా' విషయంలో భూతద్దంలో చూసి మరీ తప్పులు వెతికి, దాన్ని హైలైట్ చేస్తున్నారు. మంచి కం-టె-ంట్‌ను వదిలేస్తున్నారు. సినిమా విడుదలై రోజులే అయింది. దాన్ని అప్పుడే జడ్జ్ చేయొద్దు. తెలుగులో ఇలాంటి కాన్సెప్ట సినిమా రాలేదని అనుకుంటు-న్నా. ముఖం కనిపించకుండా నటించేందుకు ఏ హీరోయిన్ అంగీకరిస్తుంది? కథను నమ్మి అనుపమ ఇందులో నటించింది. ఆమెకు జాతీయఅవార్డు రావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.



# ఎన్టీఆర్ కోసం పెద్ద స్కెచ్ వేసిన ప్రశాంత్ నీల్..!



వార్ 2 తర్వాత ఎన్టీఆర్ నుంచి వస్తున్న సినిమా ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో జరుగుతుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. డ్రాగన్ టైటిల్ తో రాబోతున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ అసలు సిసలు మాస్ ఏంటో చూపించబోతున్నాడట ప్రశాంత్ నీల్. ఐతే ఈ సినిమా కోసం ప్రశాంత్ నీల్ భారీ స్కెచ్ వేశాడని తెలుస్తుంది. డ్రాగన్ బైలింగ్వల్ మూవీ.. వార్ 2 తో ఎన్టీఆర్ హిందీ ఆడియన్స్ ని అలరించాడు. సో అక్కడ కూడా తన మార్కెట్ పెరిగినట్టే. అందుకే డ్రాగన్ ని డైరెక్ట్ హిందీ సినిమాలా తీసే ప్లాన్ లో ఉన్నారట. డ్రాగన్ లో ఒక ఇంపార్టెంట్ రోల్ ఉందట. ఆ రోల్ కి హిందీలో ఒక స్టార్ ని సెలెక్ట్ చేస్తున్నారట. ఐతే హిందీలో ఆ స్టార్ చేసే రోల్ ని సౌత్ వరకు మరో తమిళ స్టార్ ని తీసుకుంటున్నారట. అంటే బైలింగ్వల్ మూవీ లాగా ఒకే కథ ఒకే స్క్రీన్ ప్లే.. కానీ హిందీలో ఒకరు చేసే రోల్ ని సౌత్ లో మరో స్టార్ చేస్తారట. ఈ అటెంప్ట్ క్రేజీగా ఉండబోతుందని తెలుస్తుంది. ఇంతకీ ఎన్టీఆర్ తో స్క్రీన్ షేర్ చేసుకునే ఆ స్టార్ ఎవరు అన్నది తెలియాల్సి ఉంది. ఒకే సినిమాలో డబుల్ ధమాకా అన్నట్టుగా ఎన్టీఆర్ కోసం హిందీలో ఒకరు, తమిళ్ స్టార్ ఒకరు పనిచేయబోతున్నారు. ఈ స్కెచ్ చూస్తుంటేనే ప్రశాంత్ నీల్ ఈ మూవీని ఎలా ప్లాన్ చేస్తున్నారో అర్థమవుతుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794